



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 62 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 25 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## డిసెంబర్‌లో మరో రిలీఫ్..

### తగ్గనున్న ఇఎంఐల భారం?




**ముంబయి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాబోయే రోజుల్లో వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉందా? అంటే 'అవును' అంటున్నారు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా. రెపో రేటును మరింత తగ్గించేందుకు అవకాశాలు ఉన్నాయని ఓ ప్రముఖ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో

మిగతా 2

## అర్ధరాత్రి సీపీ సజ్జనార్ పెట్రోలింగ్..

### రౌడీ షీటర్ల ఇళ్లకు వెళ్లి...



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర సీపీ వీసీ సజ్జనార్ ఆదివారం అర్ధరాత్రి పెట్రోలింగ్ చేశారు. లంగర్ హౌస్, టోలిచౌకి ప్రాంతాల్లో అర్ధరాత్రి 12 నుంచి తెల్లవారు జాము 3 గంటల వరకు రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేశారు. వారి నేర చరిత్ర, జీవనశైలిపై

మిగతా 2

### నెల్లూరు మేయర్ స్రవంతిపై

## అవిశ్వాస తీర్మానం నోటీసు



**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిపై కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ మేరకు జేసీ వెంకటేశ్వర్లుకు 40 మంది కార్పొరేటర్లు నోటీసు అందజేశారు. మేయర్ దంపతులు అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని కార్పొరేటర్లు

మిగతా 2

# మెరుగ్గా పౌర సేవలందించాలి..

- ◆ గ్రామసభల ఆమోదంతోనే పనులు... నరేగాకూ ఇదే నిబంధన
- ◆ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలి
- ◆ వాతావరణం సహా 42 అంశాలతో త్వరలో అవేర్ యాప్ విడుదల
- ◆ రియల్ టైమ్ గవర్నెన్సుపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వివిధ ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలు మరింత మెరుగ్గా అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజామోదం మేరకే మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో పనులు చేపట్టేలా చూడాలని.. అటు గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రామ సభల అనుమతి లేకుండా పనులు చేపట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. నరేగా పనులకూ ఇదే నిబంధన వర్తించేలా చూడాలని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమర్థంగా వివిధ అంశాలను ప్రజల ముందు ఉంచాలని సీఎం సూచించారు. ప్రభుత్వ విభాగాలు సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకోవటంతో పాటు సామర్థ్యాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సుపరిపాలన లాంటి మోడల్ ఆఫ్ గవర్నెన్సు ద్వారానే ప్రజల్లో సంతృప్త స్థాయి పెరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించటం ద్వారానే దీనిని సాధించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, పౌరసేవలకు సంబంధించి ప్రతీ అంశంలోనూ జవాబుదారీతనం అనేది కీలకమైన అంశంగా పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి సంబంధించి 175 నియోజకవర్గాల్లోనూ కెపాసిటీ బిల్డింగ్ కూడా జరగాలని అన్నారు. ప్రజల్లో సానుకూలత పెరిగేలా సూక్ష్మ స్థాయి వరకూ విశ్లేషణ జరగాలని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో ఉత్పన్నమైన మొక్కజొన్న, కాటన్, అరటి పంటల్లో సమస్యను పరిష్కరించి రైతులకు ధర దక్కేలా చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ శాఖలు ఆర్థిక, ఆర్థికేతర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో పనులు పూర్తి చేయాలని తద్వారా ప్రజల్లో సానుకూల ధోరణి పెరిగేందుకు వీలుగా కార్యాచరణ ఉండాలని స్పష్టం చేశారు. నిరంతరం డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకునేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. పౌర సేవల్ని అందించటంలో నిర్లక్ష్యంగా ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

**త్వరలో ప్రజలకు అందుబాటులోకి అవేర్ యాప్**

వాతావరణ హెచ్చరికలు సహా 42 అంశాల్లో నిరంతర సమాచారం కోసం అవేర్ యాప్ ను ప్రజల వినియోగం కోసం విడుదల చేయాలని

మిగతా 2

# ఎంతో మద్దతునిచ్చారు..

### భారత ప్రధాని మోదీపై సౌతాఫ్రికా ప్రజల ప్రసంశలు




**విశ్వం వాయిస్ న్యూస్ :** దక్షిణాఫ్రికాలో జరిగుతున్న జీ20 శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా పలువురు ప్రపంచ నాయకులతో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించిన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాకు, దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఇక 3 రోజుల పర్యటన అనంతరం ప్రధాని మోదీ స్వదేశానికి తిరిగి వచ్చారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ప్రధాని మోదీ.. మూడు రోజుల పర్యటన తర్వాత స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా, ఆయన తన 3 రోజుల దక్షిణాఫ్రికా పర్యటన ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. దీనికి సోషల్ మీడియాలో దక్షిణాఫ్రికా వినియోగదారుల నుండి విస్తృత ప్రశంసలు లభించాయి. మోదీ బహుపాక్షిక సమావేశాలు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి ఇచ్చిన సలహా, శిఖరాగ్ర సమావేశంలో చురుకుగా పాల్గొనడం, శిఖరాగ్ర సమావేశంలో

మిగతా 2

# హైదరాబాద్ ఇస్రో ఎన్‌ఆర్‌ఎస్‌సిలో ఉద్యోగాలు..

### దరఖాస్తుకు ఎవరు అర్హులంటే?




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లోని ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌లోని వివిధ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు.. హైదరాబాద్‌లోని ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లోని వివిధ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద 13 టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్ ఉద్యోగాలను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబరు 30వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు ఇలా..**

టెక్నికల్ అసిస్టెంట్ (సివిల్) పోస్టుల సంఖ్య: 1 టెక్నికల్ అసిస్టెంట్ (ఆటోమొబైల్) పోస్టుల సంఖ్య: 1 టెక్నీషియన్ బి (ఎలక్ట్రానిక్ మెకానిక్) పోస్టుల సంఖ్య: 5 టెక్నీషియన్ బి (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) పోస్టుల సంఖ్య: 4 టెక్నీషియన్ బి (ఎలక్ట్రికల్) పోస్టుల సంఖ్య: 1 టెక్నీషియన్ బి (సివిల్) పోస్టుల సంఖ్య: 1

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో

మిగతా 2

# అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్ : సీఎం రేవంత్‌రెడ్డి



**కొడంగల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలి. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్మేకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. మూడు నెలల్లో

మిగతా 2

### పాతబస్తీ శాలిబండలో

## భారీ అగ్నిప్రమాదం..

### ఎలక్ట్రానిక్స్ షోరూంలో మంటలు

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** పాతబస్తీ శాలిబండలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. లాల్ దర్వాజ ఎక్స్ రోడ్ వద్ద గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూంలో భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. 8 ఫైర్ ఇంజిన్లతో సిబ్బంది మంటలను అదుపు

మిగతా 2

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..

### ఏకంగా రూ.8.7 కోట్లతో..



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మండప నిర్మాణంతోపాటు గ్రామం నుంచి కొండ పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ. 8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబంధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు. సోమవారం ఐ.ఎస్.జగన్నాథపురం పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలసి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షణ మండపానికి, రూ. 3.7 కోట్ల పంచాయతీ రాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామం నుంచి ఆలయానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ సహాయంతో పొంగుటూరు, లక్కవరం మధ్య గోతులమయంగా ఉన్న రహదారికి రూ.1.5 కోట్లతో మరమ్మతులు చేయించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరిశీలించారు.

**30 ఎకరాల భూమి పత్రాలు ఆలయ అధికారులకు అందజేత..**

శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పవన్ కళ్యాణ్ గత పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి భూమి ఇప్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 30 ఎకరాల

మిగతా 2

### సీమలో కియాతో జరిగిన అభివృద్ధి..

## ఉద్యాన పంటలతోనూ జరగాలి

### మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయలసీమలో ఆదాయం పెరగాలి.. అభివృద్ధి జరగాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన రాయలసీమ ప్రాంత అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీమలో పారిశ్రామికాభివృద్ధితోపాటు హార్టికల్చర్ పెరగాలన్నారు. సీమ రైతులకు సిరుల సాగు.. హార్టికల్చర్ పంటలతోనే సాధ్యమని చెప్పారు. సంపద సృష్టి పంటల ద్వారా చేయవచ్చని రైతులు నిరూపించాలన్నారు. కియాతో జరిగిన అభివృద్ధి.. ఉద్యాన పంటలతోనూ జరగాలని మంత్రి చెప్పారు.

### పండుగ వాతావరణంలో

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ

- ❑ మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్
- ❑ రాష్ట్రవ్యాప్తంగా తొలిసారి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు చర్యలు..
- ❑ ఇది ఒక చరిత్రగా భావిస్తున్నామని వెల్లడి
- ❑ తూర్పుగోదావరి జిల్లాలో 1.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ..
- ❑ కేవలం 4.5 గంటల్లోనే రైతుల ఖాతాలో రూ. 400 కోట్లు జమ
- ❑ ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో, లేఔట్లలో రైతన్న పండించిన ధాన్యాన్ని ఆరబోసుకొని ఎండబెట్టుకునే వెసులుబాటు కల్పించామని స్పష్టం
- ❑ కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తుందని వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తుంది అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతాంగానికి మేలు చేసేలా సంస్కరణలు తీసుకొచ్చామని వెల్లడించారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తొలిసారి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. ఇది ఒక చరిత్రని పేర్కొన్నారు. ఉభయగోదావరి, కృష్ణా జిల్లాలు ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రానికి అన్నపూర్ణగా కీర్తిని తెచ్చిపెట్టాయన్నారు. తమకున్న అంచనా ప్రకారం ఆయా జిల్లాల్లో 4.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందని భావిస్తున్నామన్నారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల దాన్ని కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలో 1.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి కేవలం 4,5 గంటల్లోనే రైతుల ఖాతాలో రూ. 400 కోట్లు జమ చేశామన్నారు. రవాణా, గోన సంచుల విషయంలో

మిగతా 2

### ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు

# త్వరలో విధాన నిర్ణయం

**సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రమోట్ చేయాలి**

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి తగ్గట్టుగా అనుమతులివ్వాలి**

**పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్ని రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు ఓ విధాన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సహా వివిధ శాఖల అధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలి. గాలి, నీరు, ఇండస్ట్రియల్ వేస్ట్, బయో వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ వంటి వాటిల్లో వివిధ రకాల అధ్యయనం చేయాలి. ఇందు కోసం టెక్నాలజీని వినియోగించాలి. ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే... సదరు సంస్థలు.. వ్యక్తులకు ముందుగా హెచ్చరికలు జారీ చేసి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలి. ఇక ప్రత్యేకంగా ప్లాస్టిక్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వివిధ వ్యర్థాలను సర్క్యులర్ పాలసీకి అనుసంధానం చేయాలి. ఇక ప్రత్యేకంగా బయో వేస్ట్ డిస్పోజల్స్ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించవద్దు. మొత్తంగా 15,526 హెల్త్ కేర్ ఫెసిలిటీస్ ఉన్నాయి... వీటి ద్వారా వచ్చే బయో వ్యర్థాలను 48 గంటల్లోగా డిస్పోజ్ చేయాల్సిందే. దీన్ని కచ్చితంగా పాటించాలి. పర్యవేక్షణకు టెక్నాలజీని... సీసీ టీవీలను వినియోగించాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

**ఎయిర్ క్వాలిటీని విశ్లేషించండి: సీఎం**

'ఎయిర్ క్వాలిటీని అన్ని కోణాల్లో విశ్లేషించాలి. ఎయిర్ క్వాలిటీ సిస్టం మానిటరింగ్ కోసం లేటెస్ట్ టెక్నాలజీని వినియోగించుకోవాలి. ఆ డేటాను అవేర్ -2.0కు లింక్ చేయాలి. దీన్ని అవేర్-2.0 వ్యవస్థకు అనుసంధానం చేయాలి. ఇక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను దృష్టిలో పెట్టాలి. ఈ మేరకు అనుమతులిచ్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టాలి. రెడ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 12 రోజులు, ఆరేంజ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 10 రోజులు, గ్రీన్ జోన్‌లో ఉన్న పరిశ్రమలకు 3 రోజుల్లో అనుమతులు ఇవ్వాలి. సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్లు అన్నింటినీ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి. మైనింగ్ పొల్యూషన్ విషయంలోనూ ఫోకస్ పెట్టి చర్యలు చేపట్టాలి. రాబోయే రోజుల్లో కాలుష్యాన్ని కూడా అవేర్ లోకి తీసుకుంటాం. మైక్రో ఇరిగేషన్‌లోనూ పంటపొలాల్లో ప్లాస్టిక్ షీట్స్ వినియోగం వల్ల దీర్ఘ కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీని కోసం బయో షీట్స్ వేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. పొల్యూషన్ కంట్రోల్, పర్యావరణ రక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలి. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయండి' అని సీఎం ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అవసరమైన సిబ్బంది కావాలని ఆ సంస్థ ఛైర్మన్ కృష్ణయ్య ముఖ్యమంత్రిని కోరగా దీనికి సీఎం అంగీకరం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేత్రదాత కర్మకాండలకు సేవా సంస్థల ఆర్థిక సహాయం

**అంత్యక్రియలకు సైతం ఆర్థిక స్థోమత సరిపోని తల్లి పరిస్థితి - సాయం చేయాలని కోరిన వెలగల ఫణికృష్ణారెడ్డి**

**తమ సంస్థ తరపున 10 వేల రూపాయలు ఆర్థిక సహకారం**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మానసిక వికలాంగురాలనే నెపంతో తాళికట్టిన భర్త విడిచి పెట్టి, మరొక మహిళతో కలిసుండడంతో, ఏమి చేయలేక తల్లి పంచన చేరిన బొల్లోజు కనకదుర్గ (40) గుండెపోటు తో ఇటీవల మృతి చెందడంతో, ఆమె తల్లి వాసాబత్తుల సుశీల నవంబర్ 17న పలువురి ప్రోత్సాహం మేరకు తన కుమార్తె నేత్రదానం కు అంగీకరించి, సహకరించిన విషయం పాఠకులకు విదితమే. కాగా తన కుమార్తె అంత్యక్రియలకు సైతం ఆర్థిక స్థోమత సరిపోని పరిస్థితిలో రాయవరం గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి వెంకట రత్నం ఆధ్వర్యంలో అన్నీ తామై కనకదుర్గ అంత్యక్రియలను నిర్వహించారు. ఆ తల్లి పరిస్థితిని చూసి చలించిపోయిన వాలంటరీ బ్లడ్ అండ్ ఐ డోనర్స్ అధ్యక్షులు వెలగల ఫణికృష్ణారెడ్డి పలువురికి విషయం తెలిపి, తదుపరి కార్యక్రమాల నిమిత్తం ఆ కుటుంబానికి సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. కుమార్తె మరణంతో వేదనలో ఉన్న వాసా బత్తుల సుశీలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తమ సంస్థ ద్వారా సోమవారం అందించినట్లు ఫణి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ వార్డు మెంబర్ ఆంధ్ర బసవరాజు మాట్లాడుతూ కార్యక్రమానికి అవసరమైన సామ్యానా సామాను అవసరమైనంత మేరకు ఉచితంగా ఉపయోగించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ సౌదాగర్ తదితరులు వారి వెంట ఉన్నారు.

## మంత్రి లోకేష్ చొరవతో కార్యకర్తల కుటుంబాలకు చేయూత

**ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రూ.10 లక్షల ప్రమాద బీమా**

**కుటుంబ సభ్యులకు బాండ్లు అందజేసిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కష్టపడి పని చేసిన పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో ఇటీవల అకాల మరణం చెందిన ఇద్దరు కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ.10 లక్షల రూపాయల బాండ్లను (ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షలు చొప్పున) మంత్రి సుభాష్ చేతులమీదుగా సోమవారం అమలాపురం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రామచంద్రపురంలో ఇటీవల అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నక్కా వెంకటేష్, ఉజూరి శంకర్రావులు తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తూ.. పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్తలు మరణిస్తే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు ప్రమాద బీమా క్రింద రూ. 5 లక్షలు అందేలా తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. మంత్రి నారా లోకేష్ తీసుకున్న చొరవతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ ప్రమాద భీమా దోహదపడుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ కృషి చేశారని అన్నారు. రెండు కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ప్రమాద బీమా అందించి, ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకులా అండగా ఉండి ఆదు ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పిజిఆర్ఎస్‌కు మూడు వినతులు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్ )కు ప్రజల నుండి డి, 3 అర్జీలు అందినట్లు రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మొంథా తుఫాన్ తీవ్రత వలన, ఇంటిపై చెట్టు పడి ఇల్లు పాడైపోయిందని, కావున ప్రభుత్వం నష్ట పరిహారం ఇప్పించాలని ఒకరు కోరగా, వికలాంగ ఫించను ఇప్పించాలని ఒకరు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు నమోదు చేసిన, కేసుకు సంబంధించి ఛార్జ్ షీట్ వివరములు ఇప్పించాలని మరొకరు అర్జీలు సమర్పించినట్లు ఆర్డీవో అఖిల సోమవారం తెలిపారు.

### రాజ్యాంగ దినోత్సవ వేడుకకు

## ప్రజలు తరలిరావాలని పిలుపు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 26వ తేదీన అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు మధ్యాహ్నం 3.గంటలకు జరగబోవు 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకను విజయవంతం చెయ్యాలని, దెవగుప్తం గ్రామంలో గ్రామ సర్పంచ్ సాధనాల వెంకట్రావు , ఎంపీటీసీ ముత్తబత్తుల రాంబాబు, చేతుల మీదుగా గ్రామ ప్రజలు సమక్షంలో సోమవారం కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక జయప్రధం చెయ్యాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు , బీఎస్పీ జిత్తుక సత్యనారాయణ, యువ నాయకులు సాపే రమేష్, దాకారపు మహేష్,పెనుమాల రాహుల్.విక్రమ్. కాశీ బాలయోగి.రొక్కల బాబ్జి, పులిదిండి సత్యనారాయణ, బాబురావు, మర్రి రత్నకుమార్. ముత్తబత్తుల దొరబాబు,తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి చెకుముకి టెస్ట్‌లో

## ప్రతిభను చూపిన రాయవరం విద్యార్థులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచి మూడవ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శాంతి సునీత సోమవారం తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో రాయవరం శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థి పిచ్చుక జయంత్ వెంకట నాగ్, తొమ్మిదో తరగతి విద్యార్థిని కాకరపర్తి ధాత్రి లలిత, ఎనిమిదో తరగతి విద్యార్థి బూర ఆనంద బాలు లు ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాలో మూడో స్థానాన్ని సాధించారని సోమవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం ద్వారా వారిని అభినందించారు. ఈ సందర్భంగా రాయవరం మండల చెకుముకి కన్వీనర్ ఎస్.ఎ రెహమాన్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## డిసెంబర్‌లో మరో రిలీఫ్..

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అక్టోబర్‌లో జరిగిన ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలోనే భవిష్యత్ రేట్ల కోతపై స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. తర్వాత వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు కూడా అందుకు అనుకూలంగా ఉండటంతో రేట్ల కోత ఉండొచ్చని మల్హోత్రా అభిప్రాయపడ్డారు. వచ్చే నెల సమావేశం కానున్న రేట్ల నిర్ణాయక కమిటీ దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

**మీ సిమ్ దుర్వినియోగమైతే మీదే బాధ్యత : డాట్**

2025 ప్రథమార్థంలో ఎంపీసీ కీలక రెపో రేటును 100 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఆగస్టు నుంచి దాన్ని స్థిరంగా కొనసాగిస్తూ వస్తోంది. అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతం వద్ద రికార్డు కనిష్ఠానికి చేరింది. ఆహార పదార్థాల ధరలు తగ్గడం, వినియోగ వస్తువులపై పన్నుల తగ్గింపు వంటి అంశాలు అందుకు సహకరించాయి. ఈ నేపథ్యంలో రేట్ల కోత కచ్చితంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదే జరిగితే హోమ్ లోన్ సహా వివిధ రకాల రుణాలకు ఈఎంఐ భారం తగ్గుతుంది. ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యల నేపథ్యంలో భారత ప్రభుత్వ పదేళ్ల బాండ్ల రాబడులు సోమవారం నాలుగు పాయింట్లు తగ్గి 6.48 శాతానికి చేరాయి. రెపో రేటు ప్రస్తుతం 5.5 శాతంగా ఉంది. డిసెంబర్‌లో మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే 5.25 శాతానికి చేరుతుంది.

## అర్ధరాత్రి సీపీ సజ్జనార్ పెట్రోలింగ్..

(మొదటి పేజీ తరువాయి)

ఆరా తీశారు. నేర ప్రవృత్తి మానుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో తెరిచి ఉన్న దుకాణాల నిర్వాహకులను సీపీ హెచ్చరించారు. పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తతను తనిఖీ చేసి గస్తీ పాయింట్లు, స్పందన వేగంపై సమగ్ర పరిశీలన చేశారు. నగర భద్రతపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.

## అవిశ్వాస తీర్మానం నోటీసు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపిస్తున్నారు. వారి అవినీతితో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని చెబుతున్నారు. మేయర్ దంపతుల చేతివాటంతో దస్త్రాలు కదలడం లేదని వాపోతున్నారు. ఈమేరకు మంత్రి నారాయణకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సోమవారం మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో నగరంలోని 54 డివిజన్లను వైకాపా కైవసం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు జిల్లాలో చావు దెబ్బ తగలడంతో మేయర్ తటస్థంగా ఉంటున్నారు. నగరాభివృద్ధిపై ఆమె దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి.

## మెరుగ్గా పౌర సేవలందించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలూ డేటా లేక్ కు అనుసంధానం కావాలని సూచనలు జారీ చేశారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో బ్యాండ్ విడ్త్ కనెక్టివిటీని పెంచాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలోని తాగు నీరు, పరిశుభ్రత తదితర అంశాలపై పర్యవేక్షణ జరగాలని సూచించారు. దీనిపై ఓ యాప్ రూపొందించి రోజువారీగా తనిఖీ చేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో టీటీడీ భక్తులకు అందించే సేవలు, క్రౌడ్ మేనేజ్మెంట్, సెక్యూరిటీ లాంటి అంశాలను అధ్యయనం చేసి ఇతర దేవాలయాల్లో అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కాలుష్య నియంత్రణ మండలితో కలిసి ఎయిర్ క్వాలిటీ సెన్సార్లు ఏర్పాటు చేసి ఆ వివరాలను కూడా ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. సుపరిపాలనా అంశాలపై డిసెంబరులో ఎమ్మెల్యేలు, ఎంపీలతో వర్క్ షాప్ నిర్వహించనున్నట్టు సీఎం స్పష్టం చేశారు. అధికారుల్లోనూ పాలనా సామర్థ్యాలు పెరిగేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు.

## ఎంతో మద్దతునిచ్చారు..

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తనను తాను నిమగ్నం చేసుకున్న విధానం, దౌత్యపరమైన చర్యలపై దక్షిణాఫ్రికా ప్రజలు గొప్ప ప్రశంసలు వ్యక్తం చేశారు. దక్షిణాఫ్రికా ప్రజలు దీని గురించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ Xలో పోస్ట్ చేస్తున్నారు. "జీ20 అంతటా, దక్షిణాఫ్రికా పట్ల భారతదేశం ఎంత మద్దతుగా దయతో ఉందో స్పష్టంగా కనిపించింది. మా నుండి భారతదేశానికి చాలా ప్రేమను పంపుతోంది!" అని వారు వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్ ఇస్రో ఎన్ఆర్ఎస్‌సిలో ఉద్యోగాలు..

(మొదటి పేజీ తరువాయి)

కనీసం 75 శాతం మార్కులతో ఐటీఐ, ఎన్‌టీసీ, ఎన్ఏసీ, డిప్లొమా, బీటెక్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా సంబంధిత ఉద్యోగంలో పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి నవంబర్ 30, 2025 నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 30, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి ఈ కింది విధంగా జీతభత్యాలు చెల్లిస్తారు.

## అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్ : సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలి" అని రేవంత్ పిలుపునిచ్చారు.

## పాతబస్తీ శాలిబండలో భారీ అగ్నిప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రెండు అంతస్తుల్లో గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూం ఉంది. ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలకు మంటలు వ్యాపించడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. మంటల ధాటికి రిఫ్రిజిరేటర్లలోని సిలిండర్లు పేలుతున్నాయి. పక్క దుకాణాలకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..

(మొదటి పేజీ తరువాయి)

భూ కేటాయింపుకి సంబంధించిన పత్రాలు సోమవారం పవన్ కళ్యాణ్ గారు ఆలయ అధికారులకు అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్ కు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షధ్వానాలతో ధన్యవాదాలు తెలియజేశారు.

**పూల వర్షం.. కూలీలతో పవన్ కళ్యాణ్ ముచ్చట్లు..**

అంతకుముందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ఐ.ఎస్. జగన్నాథపురం వచ్చిన పవన్ కళ్యాణ్ కు ప్రజలు దారి పొడవునా పూల వర్షంతో స్వాగతం పలికారు. రాజవరం, యర్రంపేట, గవరవరం, ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామాల్లో ఆడపడుచులు పవన్ కళ్యాణ్ కు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను తెలియచేసేందుకు ముందుకు రాగా వారి వద్దకు వెళ్ళి వినతి పత్రాలు స్వీకరించి, వివరాలు తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో పొలాల్లో పని చేసుకుంటున్న కూలీలను ఆప్యాయంగా పలకరించి, వారితో ఫోటోలు దిగారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడైనా పొరపాట్లు దొర్లితే లోతుగా విశ్లేషించి సంబంధిత సమస్యను పరిష్కరిస్తామన్నారు. రైతన్న ఎక్కడా కష్టాన్ని ఎదుర్కోవద్దన్న ఉద్దేశంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం కల్పించే వెసులుబాటును అన్నదాతలకు మరింత ఉపయోగపడేలా చేస్తామన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందికి తగిన రీతిలో శిక్షణ అందించామన్నారు. యంత్రాలు మార్చామన్నారు. తేమ శాతంలో ఎక్కడ పొరపాట్లు దొర్లకుండా చర్యలు చేపట్టామన్నారు. రైతన్నకు నమ్మకం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నామన్నారు. అకాల వర్షాల వల్ల అల్పపీడనం ఏర్పడుతుందన్న అభద్రతాభావంతో రైతుల ఆందోళన చెందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని , 28,29 తేదీల తర్వాతనే వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులతో కలిసి తాము వ్యవసాయ పొలాల్లో పర్యటించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వర్షాలు వచ్చే సూచనలు ఉన్న నేపథ్యంలో ఉచిత టార్పాలిన్లు రైతులకు అందజేశామని , ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో, లేఔట్లలో ధాన్యాన్ని ఆరబోసుకొని ఎండబెట్టుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. రైతుకు నష్టం కలగకుండా చర్యలు తీసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వాన్నిదని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు తెలిపారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు.

## మనుషులతో ఎలుకలకు సంబంధమేంటి..?

### ల్యాబ్ ప్రయోగాల్లో వాటిని ఎందుకు వాడతారు?



కోతుల నుంచి మనుషులు వచ్చారని చెబుతారు. మరి ఎలుకలకు సంబంధమేంటి? క్రోమోజోముల సంఖ్య కూడా సమానం కాదు. అయినా ల్యాబ్ ప్రయో గాల్లో ఎలుకల్ని వాడతారు. ఈ విషయంలో చాలా అసత్య ప్రచారాలు ఉన్నాయి. ఇక్కడ మనం పూర్తి సైంటిఫిక్ కోణాలు చూద్దాం. మనుషులకు 46 క్రోమోజోములు ఉంటాయి. అవి 23 జతలుగా ఉంటాయి. ఎలుకలకు కూడా అన్నే ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. అది నిజం కాదు. ఎలుకలకు 42 క్రోమోజోములే ఉంటాయి. అవి 21 జతలుగా ఉంటాయి. రెండూ సమానం కాదు. ఐతే.. ల్యాబ్‌లో ఉపయోగించేవి చుంచెలుకలు. వాటికి 40 క్రోమోజోములే ఉంటాయి. ఏ ఎలుకల క్రోమో జోములూ.. మనుషుల క్రోమోజోములకు ఈక్వల్ కాదు. మరి మనుషుల కోసం తయారుచేసే మందులను.. క్లినికల్ ట్రయల్స్‌లో ఎలుకలపై ఎందుకు వాడుతున్నారు? ఎలుకలపై సక్సెస్ అయితే.. మనుషులకు వాడొచ్చని ఎందుకు డిసైడ్ అవుతున్నారు? తెలుసుకుందామా? ముందుగా మనం మనుషులకు దగ్గరగా ఉండే కొన్ని జంతువుల క్రోమోజోముల సంఖ్య ఎంతో తెలుసుకుందాం. చింపాంజీ, గొరిల్లా, ఒరంగుటాన్.. ఇవన్నీ మన లాంటివే. వీటికి మనలాగే బాగా తెలివితేటలు ఉంటాయి. మనుషులకు దగ్గర పోలికలు కలిగివుంటాయి. మనుషులకు 46 క్రోమోజోములు ఉంటే.. వీటికి 48 క్రోమోజోములు ఉంటాయి. ఇంకా కుక్కకు 78, పిల్లికి 38, ఎలుకలాంటి గినియాపిగ్‌కి 64 క్రోమోజోములు ఉంటాయి. ల్యాబ్‌లో వాడే చుంచెలుకలకు 40 క్రోమోజోములే ఉన్నప్పుడు.. మనుషులకు దగ్గరగా ఉండే 48 క్రోమోజోములు ఉన్న చింపాంజీ, గొరిల్లా, ఒరంగుటాన్లపై క్లినికల్ ట్రయల్స్ జరపొచ్చు. కానీ అలా ఎందుకు చెయ్యట్లేదో తెలుసుకుందామా? చుంచెలుకల్లో **Rattus norvegicus** జాతి ఎలుకల్ని ల్యాబ్‌లలో ఉంచుతారు. ఏదైనా మందును తయారుచేసిన తర్వాత.. దాన్ని ఈ ఎలుకలపై ప్రయోగిస్తారు. జన్యుపరంగా ఈ ఎలుకల్లో జన్యువులు.. మనుషుల జన్యువులకు దగ్గరగా ఉంటాయి. ఎలుక జీనోమ్‌లో 90 నుంచి 95 శాతం జీన్స్ మనుషులతో జన్యువులతో సమానంగా ఉంటాయి. దీని అర్థమేంటి అంటే.. మనకు వచ్చే క్యాన్సర్, డయాబెటిస్, అల్జీమర్స్, గుండె జబ్బులు, హై బీపీ వంటి అనారోగ్యాలు.. ఎలుకల్లో కూడా వస్తాయి. అది కూడా మనకు వచ్చినట్లుగానే వస్తాయి. అందుకే ఎలుకలు బెటర్ ఆప్షన్ అయ్యాయి. ఎలుకలు త్వరగా వాటి సంఖ్యను పెంచుకుంటాయి. ఎలుక గర్భకాలం 21 నుంచి 23 రోజులు మాత్రమే. ఒక ఎలుక ఒకేసారి 8 నుంచి 12 పిల్లల్ని కంటుందిన. ఆ పిల్లలు.. ఒక ఏడాదిలోనే పెద్దవైపోతాయి. దీని అర్థమేంటి.. ఎలుకలపై ప్రయోగాలు చేయడం వల్ల.. ఎన్ని ఎలుకలు చనిపోయినా.. వాటి సంఖ్య తగ్గదు. ప్రయోగాలు కొరత లేకుండా, పూర్తి స్వేచ్ఛతో చేయవచ్చు. అంతేకాదు.. ఒక ల్యాబ్‌లో వేల తరాల ఎలుకల్ని సులువుగా అధ్యయనం చేయవచ్చు. తయారుచేసే ఔషధం ఏయే వయసుల వారికి సెట్ అవుతుందో బాగా తెలుస్తుంది. ఈ అవకాశం చింపాజీలు, గొరిల్లాల వల్ల వీలు కాదు. అందుకే ఎలుకలు బెటర్ ఆప్షన్ అయ్యాయి. ఎలుకలు చిన్నవి, చవకైనవి, సులువుగా పెంచుకోవచ్చు. ఒక ఎలుకను పెంచడం, మందులు ప్రయోగించడం, ఆహారం ఇవ్వడం, ఎలుక ఉండేందుకు జాగా అన్నీ చాలా తక్కువ ఖర్చుతో అయిపోతాయి. అదే ఏ చింపాజీయో, గొరిల్లానో ఉపయోగిస్తే, అన్ని రకాలుగా ఖర్చులు పెరుగుతాయి. వాటికి అయ్యే ఖర్చులతో పోల్చితే ఎలుకలకు అయ్యే ఖర్చు వందల రెట్లు తక్కువ. అందుకే ఎలుకలు బెటర్ ఆప్షన్ అయ్యాయి. ఎలుకల్లో జన్యు మార్పులు సులువుగా చేయవచ్చు. ఇప్పుడు **CRISPR** వంటి టూల్స్‌తో ఎలుకల్లో కచ్చితమైన జీన్ నాకౌట్ రాట్స్ తయారు చేయడం చాలా సులువు. మనిషిలో ఒక జీన్ లోపం వస్తే, ఎలాంటి వ్యాధి రాగలతో తెలియాలంటే.. ఎలుకల్లో ఆ జీన్ లోపాన్ని స్వయంగా తెచ్చి.. వాటికి ఏ వ్యాధి వస్తుందో చూడవచ్చు. ఇలా రకకాల జన్యువుల్లో మార్పులు చెయ్యడం ద్వారా.. మనుషుల పరిస్థితేంటో ముందే తెలుసుకోవచ్చు. అందుకే ఎలుకలు బెటర్ ఆప్షన్ అయ్యాయి. ఎలుకల శరీర నిర్మాణం, జీవక్రియలు మనుషులతో దాదాపు ఒకేలా ఉంటాయి. అంటే.. ఎలుకల మెదడు, గుండె, కాలేయం, కిడ్నీలు.. అన్నీ మనుషుల్లోలాగే పనిచేస్తాయి. కొత్త మందు శరీరంలో ఎలా పనిచేస్తుంది? ఎక్కడ పేరుకుపోతుంది? ఏ అవయవాన్ని దెబ్బతీస్తుంది? ఇవన్నీ ఎలుకల్లో ముందుగా చూడవచ్చు. తద్వారా మందులో రకరకాల మార్పులు చేస్తూ.. ఫైనల్‌గా ఎలుకకు మందు అన్ని రకాలుగా సెట్ అయితే, అప్పుడు మనుషులపై క్లినికల్ ట్రయల్స్ చేస్తారు. అందుకే ఎలుకలు బెటర్ ఆప్షన్ అయ్యాయి. ఎలుకలపై ప్రయోగాలు ఇప్పటివి కావు. దాదాపు 100 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. 1900ల నుంచే ల్యాబ్ లలో రాట్స్ ఉపయోగిస్తున్నారు. అందువల్ల వాటిపై ప్రయోగాలకు సంబంధించి లక్షల కొద్దీ పరిశోధనా పేపర్లు, ప్రోటోకాల్స్, డేటా అందుబాటులో ఉన్నాయి. ఎలుకలు చిన్నవి, చవకైనవి, త్వరగా పిల్లలు కంటాయి, మనుషులతో వాటి జీన్స్ దాదాపు ఒకేలా ఉంటాయి. వాటిలో వ్యాధుల్ని సులువుగా పుట్టించవచ్చు. జన్యు మార్పులు చేయడం తేలిక. ఇలాంటి కారణాలతోనే ప్రపంచంలోని 90 శాతం వైద్య పరిశోధనల్లో ఎలుకలు (లేదా మౌస్) తప్పనిసరి అవుతున్నాయి.

### అమెరికా వీసా రాలేదని

## ఎంత పని చేశావమ్మా..?



అమెరికా వీసాకు, భారతీయుల ఆశకు మధ్య గత కొంతకాలంగా తీవ్ర ఘర్షణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఉన్నత చదువులు చదవాలనో, ఉజ్వల భవిష్యత్తు పొందాలనో చాలా మంది భారతీయ యువత అగ్రరాజ్యం వైపు చూస్తుంటారు. అయితే ఇటీవల ట్రంప్ రెండోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం లెక్కలు మారిపోయాయి. ఈ నేపథ్యలో ఓ తెలుగు వైద్యురాలు ఆత్మహత్య చేసుకున్నారు. అవును... సుమారు ఏడాది కాలంగా అమెరికా వీసా కోసం ఎదురుచూస్తున్నా.. అక్కడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఓ తెలుగు యువ వైద్యురాలికి జే1 వీసా రాలేదు. దీంతో... తీవ్ర మనస్తాపానికి గురైన డాక్టర్ రోహిణి హైదరాబాద్ లోని తన నివాసంలో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో.. ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. గుంటూరుకు చెందిన డాక్టర్ రోహిణీ.. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలన్న ఆశయంతో ఎంతో కష్టపడి చదివిందని చెబుతూ కుటుంబ సభ్యులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. ప్రస్తుతం ఆమె మృతదేహాన్ని గుంటూరు తరలించారు. ఏపీలోని గుంటూరుకు చెందిన రోహిణి రష్యాలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత చదువులు అమెరికాలో చదవాలని, అక్కడే ప్రాక్టీస్ చేయాలని కలలు కన్నారు. ఈ ప్రయత్నంలో భాగంగానే ఆమె ఇప్పటికే అమెరికా వెళ్లారు.. రెసిడెన్సీ, ప్రాక్టీస్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా.. జే1 వీసా కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అయితే... విదేశీ విద్యార్థులు, నిపుణులకు సంబంధించిన వీసాల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక మార్పులు తీసుకొచ్చిన నేపథ్యంలో ఆమె అమెరికాను వీడి భారత్ కు రావాల్సి వచ్చిందని చెబుతున్నారు. ఈ క్రమంలో.. హైదరాబాద్ నుంచే అమెరికాలో జే1 వీసా కోసం ఆమె ప్రయత్నాలు చేశారు! ఇందులో భాగంగా మొదటి మూడు విడతల టెస్ట్ లను క్లియర్ చేశారు! ఈ సమయంలో.. అమెరికాలో ప్రాక్టీస్ కు సంబంధించి వెంటనే ఉద్యోగంలో చేరాలని ఫోన్ కాల్స్ ఎక్కువవ్వడంతో.. తన అమెరికా కల కలగానే మిగిలిపోతుందనా అనే నిరాశ, ఆందోళన ఆమెలో ఎక్కువైందని అంటున్నారు. ఆ డిప్రెషన్ లోనే నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నట్లు చెబుతున్నారు!

## నారా ఫ్యామిలీ పీఆర్ టూర్స్.. చంద్రబాబు 4.0 సర్కారులో ఇదే స్పెషల్!

ముఖ్యమంత్రి చంద్రబాబు 4.0 పాలనలో వినూత్న పంథాలో కనిపిస్తున్నారు. ఆయనతోపాటు ఇతర కుటుంబ సభ్యులు అంతా గతానికి భిన్నంగా కనిపిస్తూ కార్యకర్తలు, నాయకులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. 15 ఏళ్లు ముఖ్యమంత్రి చంద్రబాబును చూస్తున్న ఆయన సహచరులతోపాటు రాజకీయ ప్రత్యర్థులు సైతం సీఎంలో కొత్తగా కనిపిస్తున్న మార్పుపై విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఇంతకు ముందు మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎప్పుడు చూసినా సీరియస్ గానే ఉండేవారు. సరదాగా మాట్లాడటం, ప్రజలతో ముచ్చట్లు ఆడటం అనేవి మచ్చుకైనా కనిపించేవి కావు. ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉండటానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు.. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటిని పరిష్కరించడానికి సీరియస్ గా పనిచేయడానికి మాత్రమే పరిమితమయ్యే వారు. కానీ, ఇప్పుడు ఆయనలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. చంద్రబాబు మాత్రమే కాదు ఆయన కుటుంబంలో భార్య భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి కొత్త తరహాలో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలతో నేరుగా సంబంధాలు పెట్టుకుంటున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకే కాదు ప్రజలతోనూ సంభాషిస్తూ వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిపక్షం ఇదంతా పీఆర్ స్టంట్ గా విమర్శిస్తున్నా.. చంద్రబాబులో వచ్చిన ఈ మార్పు ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని పెంచుతోంది. గత నలభయ్యేళ్లుగా చూస్తున్న వారు ఇప్పుడు కొత్త చంద్రబాబు కనిపిస్తున్నాడని వ్యాఖ్యానిస్తున్నారు. నెలలో ఒకటి రెండు రోజులు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళుతున్న సీఎం చంద్రబాబు.. గతానికి భిన్నంగా ఈ సారి ప్రజలతోనే మాట్లాడుతున్నారు. వారిని మాట్లాడిస్తున్నారు. వారి ఫిర్యాదులు, సమస్యలు తెలుసుకుంటున్నారు. గతంలో ఇలా చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటనకు వెళితే ఒకరిద్దరు అధికారులను అయినా సస్పెండ్ చేసేవారు. దీంతో ఆయన ఉద్యోగులకు సింహస్వప్నంగా కనిపించేవారు. అయితే 4.0 పాలనలో చంద్రబాబు పూర్తిగా ఎంప్లాయ్ ఫ్రెండ్లీగా మారిపోయారు. తన పర్యటనల్లో అధికారులను పెద్దగా ఇబ్బంది పెట్టడం లేదు. నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లడం తను నిర్దేశించుకున్న కార్యక్రమానికి మాత్రమే పరిమితమవుతున్నారు. ప్రతినెలా ఫించన్లు పంపిణీ చేస్తున్న చంద్రబాబు ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరితో మాట్లాడుతున్నారు. వారి ఆర్థిక వనరులు, సమస్యలను పరిష్కరించుకునే పద్ధతిపై పూర్తిగా చర్చిస్తున్నారు. అదేవిధంగా పథకాల ప్రారంభోత్సవంలోనూ పెద్దగా హంగు, ఆర్భాటం చేయడం లేదు. అన్నదాతా సుఖీభవ పథకం ప్రారంభించే సమయంలో ఆయన మండుటెండలో పొలం గట్టుపై ఒక వంద రెండొందల మంది రైతులతోనే కార్యక్రమం జరిపించారు. ఇది చూసిన వారికి కొత్తగా కనిపిస్తోంది. చంద్రబాబులో మార్పుపై ఆశ్చర్యచకితులను



చేస్తోంది. ఒకప్పుడు ఎవరైనా చంద్రబాబు దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోయేవారు. ఆయన చుట్టూ పటిష్టమైన భద్రతా వలయం వల్ల సామాన్యులు తమ గోడు చెప్పుకునే చాన్స్ ఉండేది కాదు. కానీ, ఇప్పుడు చంద్రబాబే తన భద్రతా వలయాన్ని దాటుకుని వచ్చేస్తున్నారు. తన కారులో సామాన్యులను కూర్చొబెడుతున్నారు. తనే స్వయంగా టీ, కాఫీ చేసి ప్రజలను మైమరిపిస్తున్నారు. గతంలో సీరియస్ గా ఉంటూ వచ్చిన చంద్రబాబు ఇప్పుడు చాలా సరదా మనిషిగా మారిపోయారు. తాను హాయిగా నవ్వుతూ, అందరినీ హాయిగా నవ్విస్తూ కార్యక్రమాలను నడిపిస్తున్నారు. ఇలా చంద్రబాబు ఒక్కరే కాదు.. ఆయన కుటుంబంలో భార్య భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రహ్మణి సైతం ఇదే విధంగా పబ్లిక్ రిలేషన్ పెంచుకుంటున్నారు. తాజాగా చంద్రబాబు నియోజకవర్గం కుప్పంలో పర్యటించిన భువనేశ్వరి సాధారణ కార్యకర్తల ఇంటికి వెళ్లడం, ప్రజాదర్బార్ నిర్వహించడం, ఉచిత బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించడం విశేషంగా ఆకట్టుకుంది. గతంలో చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భువనేశ్వరి ఎప్పుడూ రాజకీయ సంబంధిత కార్యక్రమాల్లో కనిపించలేదు. కానీ, ఈ సారి ఆమెలోనూ పూర్తిగా మార్పు కనిపిస్తోంది. చంద్రబాబు సీఎంగా ఉండటంతో ఆయన నియోజకవర్గం బాధ్యతలను తనే భుజానికెత్తుకున్నారు. చంద్రబాబు ప్లేసులో అన్నీతానై కార్యక్రమాలను నడిపిస్తున్నారు. మంత్రి లోకేశ్ సైతం తండ్రికి మించినట్లు ఇప్పుడు పీఆర్ పెంచుకుంటున్నారని విశ్లేషిస్తున్నారు. లోకేశ్ మంగళగిరి నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా, ప్రస్తుతం ఆయన రెండోసారి మంత్రిగా ఉన్నారు. తొలిదపా మంత్రిగా ఉన్నప్పుడు ఒకప్పటి చంద్రబాబు మాదిరిగా పూర్తిగా అధికారిక బాధ్యతలు మాత్రమే చూసుకునేవారు. కానీ, ఇప్పుడు లోకేశ్ లో చాలా మార్పు కనిపిస్తోందని అంటున్నారు. మంగళగిరిలో ఎక్కడ చూసినా లోకేశ్ మాత్రమే కనిపిస్తున్నారు. ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నెరవేరుస్తూనే లోకేశ్ సమయం దొరికినప్పుడల్లా సాధారణ కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజలతో సరదాగా మాట్లాడుతూ తాను వారికి ఆత్మీయుడును అన్న భావన కల్పిస్తున్నారు. ఆ మధ్య విజయవాడలో ఓ మహిళా కార్యకర్త పెళ్లికి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు లోకేశ్. నిజానికి ఆయన ఆ వివాహానికి వెళుతున్న విషయం గంట ముందు వరకు ఎవరికీ తెలియకపోవడం విశేషం. ఇదే మాదిరిగా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి సైతం అప్పుడప్పుడు మంగళగిరిలో పర్యటిస్తున్నారు. స్థానిక మహిళలు, వ్యాపారులతోపాటు వివిధ వర్గాల వారితో భేటీ అవుతున్నారు. బ్రాహ్మణి చిన్నతనం నుంచి రాజకీయాలు చూస్తూ పెరిగినా, ఎప్పుడూ ఇలా రాజకీయ సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొనలేదు. కానీ, ఇప్పుడు ఆమె తన సమయంలో కొంత భాగం మంగళగిరిలో లోకేశ్ కోసం కేటాయిస్తున్నారు. ఇలా చంద్రబాబుతోపాటు మిగిలిన కుటుంబ సభ్యులు అంతా ప్రస్తుతం ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. దశాబ్దాలుగా ప్రజాభిమానంతో రాజకీయాల్లో కొనసాగుతున్నా... ఇప్పుడు చంద్రబాబుతోసహా మిగిలిన వారు వ్యవహరిస్తున్న తీరు సమ్ థింగ్ డిఫరెంటుగా ఉంటోంది. దీని అంతటికీ కారణం చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా, జైలు ఎపిసోడే అంటున్నారు. దగ్గరదగ్గర రెండు నెలలు జైలులో ఉన్న చంద్రబాబు కోసం వేలాది మంది రాజమండ్రి తరలిరావడం, జైలు నుంచి విడుదలైన తర్వాల లక్షల మంది ప్రజలు రోడ్లపై ఆయన కోసం ఎదురుచూడటం చూసిన నారా కుటుంబం దృక్పథంలో పూర్తి మార్పు వచ్చిందని అంటున్నారు. కష్టకాలంలో తమ కుటుంబ సభ్యుడిగా చంద్రబాబును అక్కున చేర్చుకున్న ప్రజలకు మరింత దగ్గరవ్వాలనే ఆలోచనతో నాలుగోసారి అధికారం వచ్చిన తర్వాత చంద్రబాబు పూర్తిగా ప్రజల కోణంలోనే పనిచేస్తున్నారని అంటున్నారు. ఒకవైపు టెక్నాలజీ, పెట్టుబడులు అంటూ ఉన్నతస్థాయిలో ప్రభావం చూపుతూనే.. క్షేత్రస్థాయికి దూరం అవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని అంటున్నారు.

# సేకరించిన ధాన్యానికి రైతుల ఖాతాల్లోకి సొమ్ము జమ

### ఈ ఘనత కూటమి ప్రభుత్వానిది.. - రాజవోలు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులు వద్దనుండి ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్మును జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం రాజవోలు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి కూటమి ప్రభుత్వం నూతన విధానాలతో ముందుకు వెళుతుందని, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు సబ్సిడీలో అందిస్తుందని, బిందు సేద్యంతో ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని అన్నారు. రైతులందరూ ఒకే పంటను ఎంచుకోకుండా డిమాండ్ ఆధారిత పంటలను పెంచడం వలన రైతులకు లాభదాయకంగా ఉంటాయని, అధిక మోతాదులో రసాయనాలు వాడకుండా పంటను సాగు చేయాలని, రసాయనాలు తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం వలన ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని అన్నారు. డ్రోన్లు, యాంత్రికరణ వినియోగం భూసార పరీక్షలు వంటి అధునాతమైన విధానాలను రైతులు అవగాహన చేసుకోవాలని కోరారు. అనంతరం రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ నందు వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, సొసైటీ చైర్మన్ వల్లూరి చెంచురాజు, నిమ్మలపూడి రామకృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్,గాలి వెంకటేశ్వర రావు, వ్యవసాయక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ వలన యువత ఉజ్వల భవిష్యత్తు నిర్వీర్యం

### కౌన్సెలింగ్ ప్రోగ్రామ్‌లో ప్రముఖ స్పీకర్, సైకోథెరపిస్ట్, హిప్నోథెరపిస్ట్ డాక్టర్ హిప్నో పద్మ కమలాకర్









**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** టీనేజ్ మొబైల్ ఉపయోగం వల్ల వచ్చే మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు నెక్స్‌జెన్ స్కూల్ మరియు వెలాసిటీ కాలేజ్ లు కలిసి 'పరివర్తన్ అనే కౌన్సెలింగ్ ప్రోగ్రామ్‌ను సోమవారం సుభం గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ,తల్లిదండ్రులకు మొబైల్ వల్ల వచ్చే స్ట్రెస్, డిప్రెషన్ వంటి మానసిక సమస్యల గురించి వివరణాత్మక సలహాలపై ప్రముఖ స్పీకర్,సైకోథెరపిస్ట్ మరియు హిప్నోథెరపిస్ట్ డాక్టర్ హిప్నో పద్మ కమలాకర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ ఉపయోగం వల్ల వచ్చే మానసిక ఒత్తిడిని తగ్గించే ఆరోగ్యకరమైన అలవాట్లు కోసం రెండు సెషన్స్ లో వివరించారు."టీనేజర్లలో మొబైల్ ఆసక్తి పెరగడంతో మానసిక సమస్యలు ఎక్కువవుతున్నాయి. తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి ఆరోగ్యకరమైన సమతుల్యతను అలవాటు చేసుకోవాలి" అని ఆమె అన్నారు. కార్యక్రమంలో వెలోనెక్స్ డైరెక్టర్లు ఎ.ఎస్. రాయుడు,ఎన్.శశి పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భరోసా

### మృతిచెందిన జనసేన సభ్యుల కుటుంబాలకు రూ.10 లక్షలు అందించిన నాగబాబు




**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులుగా ఉన్న 9వ వార్డుకు చెందిన బత్తిన సంతోష్, 42వ వార్డుకు చెందిన నవగాని రమేష్ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. వీరిరువురు కుటుంబాలకు పార్టీ తరుపున ఆర్థిక సాయం అందచేశారు. పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో పనిచేసే కార్యకర్తల కుటుంబాల భరోసా కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యజ్ఞంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ ఒక్కొక్కరికి 5 లక్షలు చొప్పున ఇద్దరికీ కలిపి 10 లక్షల రూపాయలను జనసేన పార్టీ రాజమహేంద్రవరం అధ్యక్షులు వై.శ్రీనివాస్ మంగళగిరి అన్నపూర్ణ కన్వెన్షన్ హాలుకు తీసుకువెళ్లి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు చేతుల మీదగా చెక్కులు ఇప్పించడం జరిగింది. వీరు ఇరువురి కుటుంబ సభ్యులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 220 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.11 కోట్లు ఈ విధంగా అఃదచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ బాషా కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాషా లిమ్రా, రాజమహేంద్రవరం నాళం భీమరాజు వీధి విఘ్నేశ్వర దేవస్థానం డైరెక్టర్ చౌకొండ మురళి, జనసేన పార్టీ 8వ వార్డు ఇన్చార్జ్ అక్కిరెడ్డి ప్రసాద్, క్రియాశీలక వాలంటీర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### రాజమండ్రి ఔటర్ రింగ్ రోడ్డు పనులపై

# ప్రభుత్వం సమగ్ర వివరణ ఇవ్వాలి : అత్తిలిరాజు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి పుష్కరాల నాటికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి అవుతుందని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై బీసీవై పార్టీ రాష్ట్ర నాయకులు అత్తిలి రాజు తీవ్రంగా స్పందించారు.పుష్కరాల సమయానికి రాజమండ్రి ఔటర్ రింగ్ రోడ్డు సిద్ధమవుతుందని ప్రభుత్వం చెప్పుకుంటోంది. కానీ భూ సర్వే, భూ సేకరణలోని అటంకాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు.భూములు కోల్పోయే రైతులకు న్యాయం ఎలా జరగబోతోంది. స్పష్టత ఎక్కడుంది. భూ సేకరణ పూర్తి కాకుండా ఔటర్ రింగ్ రోడ్ ఎలా పూర్తి అవుతుంది. కామెరాల ముందు మాటలు కార్యాచరణలో మౌనం..ఇదే ఇప్పటి పరిస్థితి...గత సంవత్సరం నుంచి పుష్కరాల నేపధ్యంలో రాజమండ్రి అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి, మంత్రులు ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వ పరిపాలనా ధోరణి ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది.ప్రజలకు అవసరం వాగ్దానాలు కాదు.. క్లియర్ డెడ్‌లైన్‌లు, పారదర్శక చర్యలు ఇవ్వాలని అత్తిలి రాజు పేర్కొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ తీరుపై విచారణ జరిపించాలి

### బాధ్యులైన అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి
### కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నరాజు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోషల్ వెల్ఫేర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ నెంబర్ 1 రాజమండ్రి వసతి గృహంలో విద్యార్థులు పడుతున్న విద్యార్థులు, అక్కడి అధికారుల తీరుపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ (బొజ్జా తారకం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటరత్న రాజు కోరారు. ఈమేరకు కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. టైం కి భోజనం పెట్టమని అడిగినందుకు, విద్యార్థులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజమండ్రి 3 టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసులు పెట్టి హాస్టల్లో చదువుకునే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.ఈ మధ్యకాలం లో ఏఎస్ డబ్ల్యు ఓ,డిఎస్ డబ్ల్యు ఓ వసతి గృహానికి వెళ్ళి హాస్టల్ విద్యార్థులు చెప్పే బాధలు మాపై కేసులు పెడుతున్నారని చెప్పినా వినకుండా స్టూడెంట్స్ ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు హాస్టల్ స్టూడెంట్స్‌కి పరీక్షలు జరుగుతున్నాయని చూడకుండా భోజనం సరిగ్గా పెట్టడంలేదని అడిగినందుకు మరలా తిరిగి తమపై కేసులు పెట్టడానికి పోలీసుస్టేషన్ కి పిలిపించారని పోలీస్ వారు కూడా సరియైన వసతి, భోజనం వారికి కల్పించాలని చెప్పారని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్కి స్వయంగా విద్యార్థులే పిర్యాదు చేశారని వారు పేర్కొన్నారు. డిఎస్ డబ్ల్యుఓ సిబ్బంది కొరత ఉందంటూనే, హాస్టల్లో పనిచేయాల్సిన వంట మనిషిని జిల్లా ఆఫీస్ లో పెట్టుకున్నారని, సోషల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీస్ లో సిబ్బంది కొంతమంది హెడ్ క్వార్టర్ లో ఉండరని, సమయపాలన పాటించరని వెంకట రత్నరాజు పేర్కొన్నారు. ఎస్సీ విద్యార్థుల బాగోగులు భద్రత, సంక్షేమం వారి భవిష్యత్ మంచి మార్గంలో నడపవలసిన అధికారులే ఈ విధంగా వ్యవహరిస్తుంటే, ఎస్సీ సంక్షేమం ఎక్కడికి వెళ్లిపోతుందో అనే బాధతోనే ఈ విషయాలను తమరి దృష్టికి తీసుకు వస్తున్నామని ఆ వినతిపత్రంలో వెంకట రత్నరాజు పేర్కొన్నారు. ఎంక్వయిరీ చేసి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వీల్ చైర్ అందించిన ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ



**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం దేవరపల్లి మండలం యాదవోలు గ్రామానికి చెందిన దారా నరేంద్రకు దానవాయిపేట ఆర్ఎస్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కె.రవీంద్రనాథ్, సొసైటీ నిర్వాహకురాలు కె.స్వాతిలు వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.రవీంద్రనాథ్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ఎంతో మందికి మూడు చక్రాల సైకిల్లు అందజేసామని, అందులో భాగంగా ఈరోజు వీల్ చైర్ అవసరమున్న ఈ వ్యక్తి కి అందజేయడం జరిగిందని తెలపారు. నిర్వహకురాలు కె స్వాతి మాట్లాడుతూ ఎప్పుడు ఎవ్వరికి ఇలాంటివి అవసరమున్న మా దృష్టికి తీసుకురావాలని కోరారు. అందుబాటులో ఉన్నంత వరకు సహాయ సహకారాలు అందజేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీసి సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గుర్తింపుకే

# ఎఫ్ఎల్ఎన్ సర్వే

### అభ్యసనా సామర్థ్యాలు తక్కువుగా ఉన్న విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్
### 1,377 ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో సర్వే
### సమగ్ర శిక్ష అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పి.రాంబాబు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలో చదువుతున్న 30,881 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించేందుకు గానూ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్యారెంటెడ్ ఎఫ్ఎల్ఎన్ సర్వే నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు తెలిపారు. మండల కేంద్రమైన రాయవరం లోని, రాజరాజేశ్వరి కాలనీ లో గల మోడల్ ప్రైమరీ పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను పరిశీలించిన ఆయన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,377 ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి లీప్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా జిల్లాలో ఉన్న 30,881 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షిస్తామన్నామని, జిల్లాలోని 87 స్కూల్ కాంప్లెక్స్‌లకు సర్వే నిమిత్తం డైట్‌లో చదువుతున్న విద్యార్థులను, సీఆర్ఎంటీలు, క్లస్టర్ రీసోర్స్ టీచర్స్‌ను నియమించారన్నారు. తెలుగు, ఇంగ్లీషు, గణితంలో వారి అభ్యసనా సామర్థ్యాలను ఈ సర్వే ద్వారా తెలుసుకుంటారన్నారు. అనంతరం అభ్యసనా సామర్థ్యాలు తక్కువుగా ఉన్న విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఒక విద్యార్థిని పరిశీలించడానికి ఎంత సమయం పడుతుందన్నది గమనించారు. కార్యక్రమంలో డైట్ స్టూడెంట్ భాను, ఉపాధ్యాయులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, కొవ్వూరి నాగిరెడ్డి, ఎస్.వెంకటరమణ, మల్లేశ్వరపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్‌కి

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత : రొంగల



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** పశ్చిమ గోనగూడెం మాజీ సర్పంచ్ మేడిశెట్టి రామచంద్రరావు ఇటీవల అస్వస్థత కారణంగా, ఆయనకు ఎన్డీఏ ప్రభుత్వం తరుపున లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించినట్లు ఎన్డీఏ నాయకులు రొంగల శ్రీనివాస్, బొమ్ముల గంగరాజు, పోసియ్య తదితరులు తెలిపారు. సోమవారం పశ్చిమ గోనగూడెం సచివాలయం వద్ద ఎన్డీఏ నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పార్టీలకు కులాలకు అతీతంగా అనారోగ్యంతో ఉన్న అన్ని వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను విరివిగా అందిస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పార్టీ కండువా వేసుకున్న వారికి మాత్రమే ఇచ్చావరన్నారు. ఇదే గ్రామంలో టిడిపి అన్న భావంతో మహిళ వాలంటీర్ని కూడా తొలగించారన్నారు. అనంతరం మేడిశెట్టి మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ అభివృద్ధి, సంక్షేమాన్ని చక్కగా నడిపిస్తున్నారని మరో మారు బత్తులే శాసనసభ్యులు తథ్యమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుచ్చు చల్లారావు, కొయ్యే సామ్యూల్, మేడిశెట్టి శ్రీను, వీరపురాజు పోసియ్య, రాచపోతుల సురేష్, చింతపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని దళారులకు అమ్మి మోసపోవద్దని కోరుకొండ సొసైటీ అధ్యక్షులు బత్తుల గోపాలకృష్ణ అన్నారు. సోమవారం జంబుపట్నం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు బత్తుల గోపాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే,తమకు నచ్చిన మిల్లులకు పంపించి, సకాలంలో డబ్బులు పొందాలన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు సొసైటీల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచుతున్నామని, సొసైటీల ద్వారా కొనుగోలు చేస్తే లాభాలు రైతులకే వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఆకుల రమణ, ఎన్డీఏ నాయకులు కోరం దుర్గారావు, వుల్లి బుల్లియ్య, గొల్లపల్లి కాంతారావు, కేత బాలాజీ, రొంగల శ్రీనివాస్, బొమ్ముల గంగరాజు,వుల్లి సత్యనారాయణ, వీఆర్వో కుంచే శ్రీనివాస్, కుచ్చు చెల్లారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ షేక్ దాల్సా రైతులు పాల్గొన్నారు.

### మధురపూడి విమానాశ్రయంలో

# బొడ్డు, పెందుర్తి వర్గాల మధ్య భగ్గుమన విభేదాలు



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్‌కు మధురపూడి విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలకడానికి విచ్చేసిన బొడ్డు, పెందుర్తి వర్గాల మధ్య మరోమారు విభేదాలు భగ్గుమన్నాయి. సోమవారం ఏలూరు జిల్లా జగన్నాధపురం పర్యటన నిమిత్తం పవన్ కళ్యాణ్ మధురపూడి విమానాశ్రయానికి వస్తున్న సందర్భంలో ఆయనకు స్వాగతం పలకడానికి విచ్చేసిన తెదేపా ఇరువర్గాల నాయకులను ఎయిర్పోర్ట్ లోనికి వెళ్లడానికి పోలీసుల అనుమతించలేదు. అయితే పెందుర్తి వర్గం లోపలికి వెళ్లడానికి గల ప్రోటోకాల్ ఏంటని బొడ్డు వర్గీయులు పోలీసులను ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య మరోమారు విభేదాలు రచ్చకెక్కాయి. గతంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పర్యటనలోనూ ఇరువర్గాల మధ్య విభేదాలు రచ్చకెక్కిన విషయం పాఠకులకు విధితమే. ఎట్టకేలకు పోలీసులు జోక్యంతో ఇరు వర్గాల విభేదాలు సద్దుమణిగాయి. తెదేపా అధిష్టానం ఈ విషయాన్ని వెంటనే పరిగణలోకి తీసుకొని ఇరు వర్గాలను ఏకతాటిపైకి తీసుకురాకపోతే రాజానగరం నియోజకవర్గంలో పార్టీలోని సెగలు రానున్న స్థానిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రభావం చూపుతోనే పలువురు వాపోతున్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

### ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి - సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద దీక్ష




**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం ఉదయం సమగ్ర శిక్ష రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోరాట దీక్ష చేపట్టారు , ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ గతంలో 2023వ సంవత్సరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున సమ్మె చేయగా అప్పటి ప్రభుత్వం చర్చలకు పిలిచి సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల విషయమై కమిటీ వేసి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కానీ అప్పటి ప్రభుత్వం ఆ హామీలన్నీ గాలికి వదిలేసింది.అప్పటి ప్రతిపక్షం ఇప్పటి ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జెఎసి అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ ఉపాధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకి ఉద్యోగ భద్రత కల్పించి గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. జాక్ గౌరవాధ్యక్షుడు వంశీ కృష్ణ రాజు మాట్లాడుతూ రిటైర్మెంట్ వయసు పెంచాలని కోరారు. పిటిఐ కార్యదర్శి మిరప రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీటిఐలు, సిఆర్ఎంటిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్స్, మెసెంజర్‌లు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో వినూత్న మొక్క నాటిన ఎపిడి మూర్తి



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** మధురపూడి విమానాశ్రయం ఆవరణలో ఏపీడి మూర్తి వినూత్న మొక్కను నాటారు. సోమవారం గోకవరం మండల ఆదర్శ రైతు కోరిపల్లి అప్పలస్వామి నూతన పండ్ల మొక్కలను సేకరించి, వాటిని పెంచడం తద్వారా మరికొద్ది మంది రైతులకు ఆ పండ్ల మొక్కలను అందజేయడం ఆయనకు అలవాటుగా మారింది. మధురపూడి విమానాశ్రయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆ మొక్కను నాటించడానికి తీసుకొచ్చానని, అక్కడ సమయభావం కుదరకపోవడంతో ఆ మొక్కను ఏపీడి చేతుల మీదుగా నాటారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు కోరిపల్లి అప్పలస్వామి, గంగాధర్, సుబ్బారావు, దివ్య పాల్గొన్నారు.



# అస్తమించిన మండపేట అభివృద్ధి ప్రదాత....

పేదల పెన్నిధి తెలుగుదేశం పార్టీ ఉజ్వల భవిష్యత్తు నాయకుడు - చుండ్రు శ్రీ వర ప్రకాష్ ఇక లేరు అనే వార్తతో ఉలిక్కిపడ్డ మండపేట గుండె పోటుతో ఆకస్మికంగా మృతి - శోక సంద్రంలో మండపేట ప్రజానీకం





**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పేదల పాలిట పెన్నిధి ఉజ్వల భవిష్యత్తు గల యువ నాయకుడు మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ ఆకస్మికంగా గుండెపోటు కు గురై ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ వార్త ఒక్కసారిగా మండపేట ప్రజలకు చేరడం తో అన్ని పార్టీలు నాయకులు కార్యకర్తలు, ప్రజలు శోక సంద్రంలో మునిగిపోయారు. మండపేట మూగపోయింది. ఒక ధృవతార నింగికి ఎగసింది. ఆయన చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. అయన డిగ్రీ చేసిన అనంతరం తండ్రి చుండ్రు గోవిందరాజు కు చెందిన ఎరువులు వ్యాపారం ఆయనే నిర్వహించే వారు. ఆ రోజుల్లో వ్యాపారాన్ని ఉన్నత స్థాయిలో అభివృద్ధిచేసి అందరి మన్ననలు పొందారు. 2014 లో యువకుడు ఉత్సహవంతుడైన ప్రకాష్ ను చైర్ పర్సన్ అభ్యర్థిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రకటించారు. ఆ ఎన్నికలు హెూరా హెూరీగా జరిగాయి. మెజార్టీ కౌన్సిలర్ లు టిడిపి కి చెందిన వారు గెలుపొందారు. దీంతో ఆయన చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టారు. ఇక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సహకారం తో పట్టణాన్ని అభివృద్ధి బాట పట్టించారు. అనంతరం టిడిపి లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కుడి భుజంగా వ్యవహరిస్తూ మున్సిపాలిటీ కి చెందిన అన్ని వ్యవహారాలు ఆయనే చక్క బెడుతున్నారు. ఈ నేపద్యంలో వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ విజయానికి వ్యూహం చేస్తున్నారు. ప్రతి వార్డు లోనూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మృతి చెందడం పార్టీ కి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఆయన తండ్రి గోవిందరాజు ఉన్నారు. తల్లి ఇటీవల మృతి చెందారు. ఆయన భార్య అనారోగ్యంతో ఏడాది క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే, కుమారుడు రాజీవ్ కిరీటి అమెరికా లో ఉన్నారు. కుమార్తె ఉన్నారు. ఆయన కు అత్యంత సన్నిహితంగా ఉండే స్నేహితులతో పాటు అన్ని రాజకీయ పార్టీలా నాయకులు మరియు కుల మత బేధాభిప్రాయాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆయన మృతి నీ జీర్ణించుకోలేకపోతున్నారు. బోరున విలపిస్తూ సంతాపం తెలిపారు. ప్రజలకోసం పార్టీ లకు అతీతంగా పనిచేసే నాయకుడిని కోల్పోయామని ప్రజలు చెబుతున్నారు. ఆయన నివాస గృహం దాసిరెడ్డి వారి వీధి లో మృతదేహాన్ని ఉంచారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రకాష్ అంతిమయాత్ర బయలుదేరునని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు షాక్ కు గురయ్యారు. తన ప్రగడ సంతాపాన్ని ప్రకటించారు. ఆయన మృతి పట్ల చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపార సంస్థలన్నీ స్వచ్ఛందంగా సోమవారం ఉదయం నుండి మూసివేశారు. కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ కి ప్రకాష్ మరణ వార్త తెలియగానే హుటా హుటీనా తన షెడ్యూల్ కార్యక్రమాలన్ని రద్దు చేసుకుని మండపేట దాసిరెడ్డి వారి వీధిలో ఉన్న ప్రకాష్ ఇంటికి వచ్చి పార్థీవ దేహానికి ఘన నివాళులు అర్పించారు. తను మంచి మిత్రుడీని కోల్పోయానని, అకాలమరణం తనకు బాధ కలిగించిందని సుభాష్ ఆవేదన వ్యక్తపరిచారు. అనంతరం అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్, మండపేట మున్సిపల్ చైర్మన్ రాణి, కుల,మతాలకు అతీతంగా సోమవారం ఉదయం నుండి ఆయన అభిమానులు, మున్సిపాలిటీ ఉద్యోగస్తులు, శానిటేషన్ వర్కర్లు, ఆశ వర్కర్లు, పట్టణ ఉపాధ్యాయులు, ముస్లిం మైనార్టీలు ఆయన పార్థివా దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల ఏపీ ఎస్ ఐ డి సి చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ, మండపేట వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కామన ప్రభాకర్ రావు, వైష్ణవి కాలేజ్ అధినేత కొనే వీర్రాజు, అక్షరా విద్యాసంస్థల అధినేత వంక రాంబాబు, బొప్పన వెంకట్రావు,మరియు పట్టణంలో గల అన్ని సంఘాలు సంతాపం వ్యక్తపరిచారు. వరప్రకాష్ మృతికి సంతాప సూచకంగా నేడు మండపేట పట్టణ పరిధిలో ప్రైవేట్ స్కూళ్లకు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు మండపేట పట్టణ జోనల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వల్లూరు చిన్నారావు తెలిపారు.



అయ్యప్ప మాలదారుల భిక్ష కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం మాచవరం గ్రామంలో భవాని సేవా సమితి ఆధ్వర్యంలో భక్తి భావంతో నిర్వహించిన భిక్ష కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. మాచవరం శివాలయం రోడ్ డికె గార్డెన్స్ సమీపంలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద భవాని మాల, అయ్యప్ప మాల, శివమాల, వెంకన్న మాల, షిరిడి మాల ధరించిన భక్తులకు ప్రత్యేక భిక్ష ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన దేవతలపట్ల భక్తులకు ఉన్న విశ్వాసం, సనాతన ధర్మ పరిరక్షణలో ఇలాంటి సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను ప్రశంసించారు. భవాని సేవా సమితి సభ్యులు భక్తులకు అన్నదానంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, నాగబత్తుల సుబ్బారావు, స్థానికులు, కూటమి నాయకులు, సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం డస్ట్ బిన్లును అందజేసిన అవంతి ఫౌండేషన్




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రయాణికుల సౌకర్యార్థం 15 డస్ట్ బిన్‌లను అందజేసిన అవంతి ఫౌండేషన్ రావులపాలెం ప్రయాణికుల సౌకర్యార్థం డస్ట్ బిన్లును అందజేసిన అవంతి ఫౌండేషన్ మండలం పరిధిలోని ఈతకోట అవంతి ఫౌండేషన్ వారు ఏపీఎస్ఆర్టీసీ రావులపాలెం బస్టాండుకు ప్రయాణికుల సౌకర్యార్థం సుమారు 75 వేల రూపాయలు విలువగల 15 డస్ట్ బిన్లను సోమవారం అవంతి హెచ్ఆర్ ప్రసాద్ చేతులు మీదుగా రావులపాలెం డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్.కుమార్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా అవంతి ఫౌండేషన్ వారు అందించిన సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎం.గురవయ్య నాయుడు, అసిస్టెంట్ మేనేజర్ ఎం.అచ్యుతాంబ, తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వాలు, కార్యకర్తలు సేవలను మరచి

# దుష్ప్రచారాలు చేయడం ఫ్యాషన్‌గా మారింది : బాబ్జి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజకీయాల పట్ల గల అపనమ్మకాన్ని తొలగించాలి గౌరవభావం పెంపొందించాలి ప్రజాస్వామ్యంలో రాజకీయాలు, నాయకత్వాలు, కార్యకర్తలు సేవలను మరచి దుష్ప్రచారాలు చేయడం ఫ్యాషన్‌గా మారిందని మన్న ముత్యాల బాబ్జి వాపోయారు. దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో, గ్రామంలో రాజకీయాలు ఊపిరిగా ముందుకెళుతున్న వ్యక్తులు ఎందరో ఉన్నారని, రాజకీయ పార్టీల్లో 90% కార్యకర్తలు కానీ నేతలు గాని వారి తల్లిదండ్రులు వారికి ఇచ్చిన ఆస్తులు ఏ విధంగా ఉన్నాయన్నారు. వారు రాజకీయాల్లో కొనసాగుతూ ఏ మేరకు వాటిని కోల్పోయారో చూడాలి రాజకీయం ఒక గౌరవంగా భావించే వ్యక్తులే మనకు అధిక సంఖ్యలో కనిపిస్తారు ప్రతి ఒక్కరు తమ గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ లేదా నాయకత్వం వహించేవారు కుటుంబాలు ఏ విధంగా జీవనం సాగిస్తున్నాయా చూస్తే వారి పరిస్థితి అర్థం అవుతుంది ప్రతి 100 లో ఒకరిద్దరు సంపన్నులు కావచ్చు అంతమాత్రాన మొత్తం రాజకీయ వ్యవస్థ అవినీతిమయంగాను ప్రతి ఒక్కరు మాట్లాడడం ఈనాడు ఫ్యాషన్‌గా మారింది రాజకీయ నాయకులు ఉంటే కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించి కాదు. ప్రతి వ్యవస్థలోనే నాయకత్వాలు ఉన్నాయన్నారు. ఉద్యోగులు మొదలు వ్యాపారులు, శ్రామికులు, కర్షకులు వారి వారి స్థాయిల్లో నాయకత్వాల వహించడం చూస్తుంటాం నాలుగున్నర దశాబ్దాలుగా చూస్తున్నా, ఈ ప్రజాస్వామ్విక వ్యవస్థలో ఎందరో నేతలు, కార్యకర్తలు తమ శ్రమశక్తిని వ్యవస్థల కోసం పనిచేసిన సంఘటనలు మరువలేము ఒత్తిడితో ప్రాణాలు కోల్పోతున్నారు. నేడు గ్రామాల్లో చూస్తున్నాం రాజకీయాలే శ్వాసగా పనిచేసినవారు, వారి ఆర్థిక పరిస్థితులు, సామాజిక పరిణామాలు తట్టుకోలేక ఒత్తిడితో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు బాధిస్తున్నాయి.పార్టీలు వేరైనా వ్యక్తుల వ్యక్తిత్వాలు ఆధారంగా వారి సేవలను ప్రజలు గుర్తించుకుంటున్నారు. అక్రమ సంపాదనతో పడగలెత్తిన నేతలు నిత్యం కోర్టులు, కేసులు, అరెస్టులు భయంతో మనశ్శాంతి కోల్పోతున్నారు. సమాజంలో గర్వంగా తలెత్తుకుని తిరిగే పరిస్థితి గ్రామస్థాయి నుండి రాష్ట్రం వరకు రాజకీయ పార్టీలు సభ్యులుకు ఉంది.. రాజకీయాల పట్ల యువతలో మహిళల్లో రైతాంగంలో ఉన్న చులకన భావన తొలగించి వారికి వాస్తవ పరిస్థితుల పట్ల అవగాహన కలిగించాలి.. వివిధ రంగాల్లో ప్రముఖులు, నాయకులు చేస్తున్న సేవలు, పరిణామాలు గురించి సమగ్రంగా విశ్లేషణ అందిస్తున్న కొండ్రెడ్డి శ్రీనివాస్, షేక్ గౌస్ వంటి వారిని అభినందించాలి. సమాజం పట్ల, ముందు తరాల పట్ల నేటి తరానికి వారు అందిస్తున్న కథనాలు పలువురికి ప్రేరణ కలిగిస్తున్నాయి రాజకీయాల్లో ఉంటున్న ప్రతి ఒక్కరు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆ గ్రామాల్లో సమాజ శ్రేయస్సు కోసం, గ్రామాభివృద్ధి కోసం పనిచేసిన వారిని స్మరించుకోవాలని అందుకు సోషల్ మీడియా వేదికగా వారి సేవలను స్మరించుకుంటూ ముందు తరాలకు ఆదర్శం కావాలని కోరుకుంటున్నామన్నారు.

# మాజీ మంత్రి వేణుకి మతిభ్రమించింది



- ఐదేళ్లలో శెట్టిబలిజలకు వైసిపి ప్రభుత్వం ఏం చేసింది
- సాష్టాంగ నమస్కారాలతో రాజకీయాలు చేశావు
- మెమో విషయం తెలియదా..? వైసీపీలో మీరు రబ్బర్ స్టాంప్ నా..?
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి వేణుపై మంత్రి సుభాష్ ఫైర్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణకు మతిస్థిమితం సరిగా లేదని, అడిగిన దానికి సూటిగా సమాధానం చెప్పకుండా విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. సోమవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉండగా 23-02-2023లో తీసుకొచ్చిన మెమోలో 'గౌడ' అని రాసి 'శెట్టిబలిజ' ను ఉపకులంగా చూపారన్నారు. తాను మంత్రిగా ఉన్న కాలంలో వేణు ఇలా చేశారని, పైగా అధికారులు మెమో ఇచ్చారు.. నాకు తెలియదు అని చెప్పడం సిగ్గు చేటన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గీత ఉప కులాలకు ఏం చేశారో చెప్పాలని మంత్రి సుభాష్ నిలదీశారు. శెట్టిబలిజ, గౌడ, శ్రీసేన, యాత, ఈడిగ కులాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జోగి రమేష్ ఇచ్చిన రిఫరెన్స్ తో 2023 లో ఈమెమో విడుదల చేశారని, దానివల్ల వచ్చిన సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సరి చేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో తనకు అలవాటైన సాష్టాంగ నమస్కారాలతో రాజకీయాలు చేసి పబ్బం గడుపుకున్నారు. దీనివల్ల జాతి మనోభావాలు దెబ్బతిన్నాయని, దీనికి మీరు జాతికి క్షమాపణ చెప్పారా..? అని నిలదీశారు. కూటమి ప్రభుత్వ హయాంలో జాతి మనోభావాలు దెబ్బ తినకుండా చేసామన్నారు. అధికారులు మెమో జారీ చేస్తే నాకు తెలియదు అనడం చూస్తే మీరు రబ్బర్ స్టాంప్.. నా అని మంత్రి సుభాష్ దుయ్యబట్టారు. మీకు చాదస్తం బాగా పెరిగింది.. ఖాళీగా కూర్చుని చర్చకు సిద్ధమా అంటూ పదే పదే అడుగుతున్నావు అంటూ చలోక్తి విసిరారు . గీత ఉపకలాల కోసం మా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో వివరంగా చెప్పాం.. మీ వైసీపీ పాలనలో ఏం చేసిందో చెప్పగలరా.. అంటూ ప్రశ్నించారు. రామచంద్రపురం లో మీ పనితీరు బాలేదని సొంత సామాజిక వర్గమే మిమ్మల్ని తరిమి కొట్టిందని, అందుకే ఇతర ప్రాంతాల నుంచి పోటీ చేసే పరిస్థితి వచ్చింది అన్నారు. కులాల మనోభావాలతో ఆడుకున్నది నువ్వే.. జాతికి క్షమాపణ చెప్పాల్సింది నువ్వే అంటూ హితవు పలికారు. ఈ ప్రశ్నలకు మీడియా వేదికగా సమాధానం ఇవ్వాలని, ఆ తర్వాత చర్చకు సిద్ధమవుదాం అని మంత్రి సుభాష్ సమాధానం ఇచ్చారు.

డైట్ లెక్చర్ ఎల్.చూడామణి

# ఆకస్మికంగా సందర్శన

ఆకస్మిక సందర్శన చిన్నారులను అభినందించిన డైట్ లెక్చర్ ఎల్. చూడమణి



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి ప్రధాన ప్రాథమిక ఫౌండేషన్ పాఠశాల ను ఆత్రేయపురం మండల పాఠశాలల పరిశీలకురాలు డైట్ లెక్చర్ ఎల్ చూడామణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల గుణాత్మక విద్యకు ప్రత్యేకంగా రూపొందించిన జి ఎఫ్ ఎల్ ఎన్ పరీక్ష విధానాన్ని పరిశీలించారు అనంతరం ఒకటి రెండు తరగతులు విద్యార్థులు కిచెన్ గార్డెన్ లో పెంచుతున్న వంకాయి గోరుచిక్కుడు బీరకాయి బెండకాయ టమాట అరటి వంటి మొక్కలను పరిశీలించి చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రకృతితో అనుసంధానం చేస్తూ విలువలతో కూడిన విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు శ్యామ్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ విద్యార్థి నరుకుల జ్ఞాన శ్రీ నీలవేణి పాల్గొని విద్యార్థులకు ఆన్లైన్లో పరీక్షలు నిర్వహించారు.

# కాంట్రాక్టర్ ఆంజనేయ రెడ్డిపై బీజేపీ నాయకులు ఫిర్యాదు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం మొగళ్ళమూరు గ్రామంలో కాలువ సైడ్ వాల్ నిర్మించే సమయంలో, వెలికి తీసిన బండరాళ్లు కాలవలో వదిలి వేసి మరియు సైడ్ వాల్ నిర్మించే సమయంలో ఉపయోగించే రాడ్లు సైతం వంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి, ప్రజలు గాయాలపాలు అయ్యి ఇబ్బంది పడే విధంగా కారకులవుతున్నారు. ఈ విషయంపై కళ్యాణి కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ ఆంజనేయ రెడ్డి కి మర్యాదపూర్వకంగా పలుమార్లు విన్నవించడం జరిగింది .అయితే ఈ సమస్యను గత ఆరు నెలలుగా చేస్తామని చెప్పడమే తప్ప చేసింది ఏమీ లేదు, మాటలతో తాత్సారం చేయడమే తప్ప సమస్యను పెడచెవిన పెడుతున్నారు . ఈ సమస్యను లిఖితపూర్వకంగా రాసి గ్రామం అంతా ప్రజా సంతక సేకరణ చేసి ఈరోజు బిజెపి జిల్లా సమక్షంలో అల్లవరం మండల అధ్యక్షులు కట్టా నారాయణమూర్తి ఆధ్వర్యంలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందనీ మండల అధ్యక్షులు కట్టా నారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అయ్యల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకట సుబ్బరాజు, సీనియర్ నాయకులు అరిగెల నాని, ఎస్సి మోర్చా నాయకులు దాకే వెంకటరావు, పావులూరి వెంకట్, మన్నే రామదాసు, అల్లవరం మండల ఉపాధ్యక్షులు కట్టా జనార్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకన్న ఆదాయం



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 950 /-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుమ 39,350 /-లు విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 61,800 /- లు తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 550 /- కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 9,080 /-లు లడ్డూ మహా ప్రసాదం టిక్కెట్లు ద్వారా వచ్చిన రుసుము 4,400 /-లు లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము. 96,660 /-లు పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 29,400 /-ఆన్లైన్ ద్వారా ఆదాయం 81,450 /-లు మొత్తం రుసుము రూ 6,64,270 /- లు వచ్చిందని డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు తెలియజేశారు.

# ప్రమాదానికి గురైన బాధితులను పరామర్శించిన వైసీపీ నేతలు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామంలో సోమవారం ప్రమావశాత్తు రిఫ్రిజిరేటర్ పేలి ,అగ్ని ప్రమాదానికి గురైన కాట్రు రామకృష్ణ ఇంటిని వైఎస్ఆర్సిపి నేతలు అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ , ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్,మాజీ ఎంపీ చింతా అనురాధ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ , ఎంపీపీ ఇళ్ల శేషారావు, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ ,తుమ్మలపల్లి ఎంపీటీసీ పులుసుగంటి రాజేశ్వరి,గ్రామ కమిటీ అధ్యక్షులు కాట్రు శాంతి కిరణ్,బల్ల శ్యామ్ ,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకన్న నిత్య అన్నదాన కార్యక్రమానికి విరాళము



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు వాస్తవ్వులు వేత్స రవి కుమార్ వేత్స శ్రీరామ కృష్ణ మూర్తి మరియు వారి కుటుంబ సభ్యులు రూ. 1,00,116/-రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన కార్యక్రమానికి విరాళముగా సమర్పించినారు అని డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు తెలియజేశారు.

# 26న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దివ్యకళ్యాణం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని కొత్తకొత్తూరు వీధిలో స్వయంభువుగా ఆవిర్భవించిన శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దంపతుల దివ్య కళ్యాణాన్ని 26 న ఘనంగా నిర్వహించ నున్నారు. స్వస్తిశ్రీ చాంద్ర మాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం చతుర్దశి గురువారం 26న శ్రవణా నక్షత్రయుక్త మకర లగ్న పుష్కరాంశంలో బుధవారం ఉదయం 10.45 గంటలకు ఘనంగా నిర్వహిస్తారు. స్థానిక భక్తులు అడబాల వీరబాబు, ఆయన సతీమణి దేవి, అడబాల వేంకటేశ్వరరావు, ఆయన సతీమణి అనంతలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈ కల్యాణోత్సవాలను డిసెంబర్ 4 గురువారం వరకు నిర్వహిస్తారు. సోమవారం 24 న ఉదయం 9.23 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లను పెండ్లికొడుకు, పెండ్లికూతురు చేయుట, పసుపు దంచుట, ఎస్.వి.ఎస్.ఎస్. సంఘం ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో ఆలయ విశేష అలంకరణ వంటి వివిధ కార్యక్రమాలను చేపడతారు. బుధవారం 26 న ఉదయం 4 గంటలకు మూల విరాటుకు అభిషేకం చేయుట 11 గంటలకు భారీ అన్న సమారాధన, సాయంత్రం 6 గంటల నుంచి ఆలయ కమిటీ సహకారంతో శ్రీ బాల షణ్ముఖ యువ సైన్యం భారీ బాణాసంచా కాల్పులను నిర్వహిస్తారు. 27న గురువారం రాత్రి 8 గంటలకు విజయవాడ డివిజనల్ రైల్వే విని యోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు సహకారంతో రాజమండ్రి సతీష్ ఆర్కె స్ట్రా సంగీత విభావరి, శుక్రవారం 28న రాత్రి 8 గంటలకు స్వామి వార్లకు శ్రీపుష్ప యాగం కార్యక్రమం, శనివారం 29 న రాత్రి 9 గంటలకు ఒమ్మంగి శ్రీసిద్ధిలక్ష్మి గణపతి నాట్య మండలితో "నేరస్తులు" సాంఘిక నాటకం ప్రదర్శన నిర్వహిస్తారు. డిసెంబర్ సోమవారం 1న కత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ ప్రాయోజిత 15 వ ఏకాహ భజన కార్యక్రమాలు, మంగళవారం 2 న రాత్రి 9 గంటలకు స్థానిక స్నేహ ఆర్ట్స్ సమర్పించు శివకేశవ నాట్య మండలి బృందంతో ప్రాణ స్నేహితులు సాంఘిక నాటకాన్ని ప్రదర్శిస్తారు. బుధవారం న రాత్రి 9 గంటలకు "పాపే మా ప్రాణం", గురువారం 4 న రాత్రి 9 గంటలకు "ఈ బంధం ఏనాటితో" సాంఘిక నాటకాలను ప్రదర్శిస్తారు. భక్తులు అందరూ విచ్చేసి స్వామి, అమ్మ వార్లను దర్శించి, సేవించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు గాబు గంగాధర్, ఉత్సవ నిర్వహణా సంఘం అధ్యక్షుడు కేళంగి హరినాథ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

# బాధిత కుటుంబానికి తలపంటి బుజ్జి సాయం...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో రేవాడ రామయమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో కాలం చేసారు. ఆమె కుటుంబ సభ్యులు రేవాడ రాంబాబు, రేవాడ అప్పారావు, రేవాడ శీను, రేవాడ రామలక్ష్మిలను మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తలపంటి అప్పారావు (బుజ్జి) సోమవారం పరామర్శించారు. బుజ్జి కొన్నేళ్ళుగా తన సామాజిక సేవా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్న వరవడిలో ఈ కుటుంబ సభ్యులకు కూడా 50 కేజీల బియ్యాన్ని, ఆర్థిక సహాయంగా కొంత నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కలిదిండు సత్యనారాయణ, కూరాడ జాను, నొక్కి వీరబాబు, తలపంటి వీరబాబు, తలపంటి శ్రీను, జనసేన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# సర్పవరం జంక్షన్ ట్రాఫిక్ సిగ్నల్‌ను పునరుద్ధరించాలి..

## సిపిఎం కాకినాడ రూరల్ కమిటీ డిమాండ్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్పవరం జంక్షన్ ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్‌ను వెంటనే పునరుద్ధరిం చాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) రూరల్ కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తిరుమల శెట్టి నాగేశ్వరరావు, నాయకులు తొట్టిపూడి రాజా సంయుక్తంగా మాట్లాడుతూ కాకినాడ జిల్లాకి ముఖ ద్వారం గా ఉన్న సర్పవరం జంక్షన్ సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల ఉదయం, సాయంత్రం ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. సర్పవరం జంక్షన్, నాగమల్లి తోట జంక్షన్, భానుగుడి జంక్షన్ సెంటర్లో ముఖ్యమైన ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్న పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. కాకినాడ జిల్లా, రూరల్ గ్రామాల నుండి నగరంలోకి వచ్చే ప్రధాన రహదారిలోనే సిగ్నల్స్ లేకపోవడం వల్ల పాఠశాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సమయానికి వెళ్లాలని ఆలోచనతో మరింత వేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించడం లేదని చలానాలు భారీ స్థాయిలో వసూలు చేస్తూ మరోవైపు కనీసం ప్రజలకు ఇవ్వాల్సిన సౌకర్యాలు ఇవ్వడం లేదని విమర్శించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఆగిపోయిన వాటిని వెంటనే రిపేర్ చేయించి అమల్లోకి తీసుకొచ్చే విధంగా జిల్లా అధికారులు సర్వ చేయాలన్నారు.

# కాకినాడ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలికి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ చీడిలపోర నుండి అక్షర స్కూల్ మార్గంలో గోడారిగుంట వరకు ఉన్న రహదారికి ఇరువైపులా ప్రభుత్వ ఖాతాలో ఉన్న భూములను కొంత మంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గతంలో చీడిలపోర ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, సామాజిక భవనాలు, కుల సంఘాల భవనాల నిర్మాణాల కోసం కౌన్సిల్ తీర్మానాల ద్వారా సుమారు 20 ఎకరాలకు పైగా భూమి కేటాయించినట్లు గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో కొంత మంది వ్యక్తులు ఆ స్థలాల్లో అడ్డదారుల్లో భూములను పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ భూములను యథాతథంగా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి. చైర్మన్ బచ్చు శేఖర్, తుమ్మల రమేష్, మాజీ కార్పొరేటర్లు పలివెల రవి అనంత కుమార్, ఒమ్మి బాలాజీ, గుమ్మల్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనవాణి కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ. ఈ జనవాణి కార్యక్రమంలో వినతులు ఇవ్వడానికి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకుని, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, జనసేన లీగల్ సెల్ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

### ఆపదలో ఉన్న పలు కుటుంబాలను

# పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ముదునూరి



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరు పేదలకు అండగా ఎంఎంఆర్ ట్రస్ట్ ఉంటుందని ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు అన్నారు. సోమవారం ప్రతిపాడు మండలంలోని ధర్మవరం, ప్రత్తిపాడు గ్రామాల్లో పర్యటించిన పలు నిరుపేద కుటుంబాలకు ట్రస్ట్ నుండి ఆర్థిక సాయం అందించారు. ధర్మవరం గ్రామంలో బలిపే నూకరాజు తల్లి మణిమ్మ ఇటీవల కాలంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో గ్రామానికి చెందిన గనిశెట్టి తాతీలు ఇటివల ఆనారోగ్యంతో గురయ్యారని తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన దొండపాటి నాగబాబు చిన్న కుమారుడు అయ్యన్న అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళి రాజు ట్రస్ట్ నుండి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు.గ్రామంలో గోరత లక్ష్మి ఇటీవల కాలంలో నలుగురు కొడుకులు మృతి చెందడంతో అనారోగ్యం బారినపడి ఇబ్బందులు ఎదుర్కొనడంతో వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,ఎంపీటీసీ భాస్కర్ రావు 10 వ వార్డ్ నెంబర్ తాళ్లపూడి బుజ్జి, ఎంపీటీసీ నానిపల్లి చంటి,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,యువ నాయకుడు యాళ్ల ఏసు బాబు, జువ్వల ముసలయ్య, రాపా అప్పన్న, బత్తిన సామ్యూల్, కులగపూడి బుల్లియ్య, కుడుముల శ్రీను, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ రూరల్‌లో

# రోడ్ల మరమ్మతులు

## ఎమ్మెల్యే నానాజీ కృషికి అడబాల ప్రశంసలు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు, ముఖ్యంగా సర్పవరం జంక్షన్ నుండి అచ్చంపేట జంక్షన్ వరకు గల ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలకు శాశ్వత పరిష్కారం లభించింది. కాకినాడ గ్రామీణ శాసన సభ్యులు పంతం నానాజీ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగా యుద్ధ ప్రాతిపదికన తారుతో మరమ్మతులు చేపట్టడంపై మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను అభినందించారు. రమణయ్యపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల మాట్లాడుతూ, వర్షాల కారణంగా సర్పవరం జంక్షన్ నుండి అచ్చంపేట జంక్షన్ వరకు ఉన్న రోడ్డుపై అనేక చోట్ల పెద్ద గుంతలు ఏర్పడి, నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఈ ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, శాసనసభ్యులు పంతం నానాజీ గుంతలు పడిన రోడ్ల మరమ్మతుల ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధుల కొరత ఉన్నప్పటికీ, రూ. 861 కోట్లతో రహదారుల మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో 'గుంతల రహిత' రోడ్లు ఉండేలా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ పరిధిలో రోడ్లకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయించి, గుంతలు లేకుండా కృషి చేస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ అభినందనీయులని అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు, ఆయన కృషిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు.

### సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన

# అన్నవరం దేవస్థానం ఈవో





**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపులు జరిగాయి ఉండి ఆదాయం కార్తీక మాసం నెల రోజులుగా కోటి 77 లక్షల 129 రూపాయలు బంగారం 43 గ్రాములు వెండి 978 గ్రాములు ఆలయానికి ఆదాయం సమకూరినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీర్ల సుబ్బారావు తెలిపారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి కార్తీక మాసంలో సహకరించిన సిబ్బందికి భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. కార్తీక మాసంలో అన్నవరం దేవస్థానానికి వచ్చిన భక్తులు వ్రతాలు ఆచరించడం జరుగుతుంది. అయితే లక్ష 140 వేల 128 వ్రతాలు జరిగాయని అయితే ఇందులో 300 రూపాయల వ్రతాలు వెయ్యి రూపాయలు వ్రతాలు 1500 రూపాయల వ్రతాలు తక్కువగా జరిగాయని రెండు వేల రూపాయలు వ్రతాలుకు భక్తులు పోటెత్తారని తెలిపారు. గిరి ప్రదర్శన మరియు తెప్పోత్సవం సత్య దీక్ష పరులకు పాల్గొన్న భక్తులను సుబ్బారావు అభినందించారు కార్తీక మాసంలో ఎలక్ట్రికల్ మరియు ఇంజనీరింగ్ సెక్షన్ మరియు మిగతా సెక్షన్లో 20 లక్షలు ఖర్చు చూపించారని వీర్ల సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సూపర్డెంట్లు మిగతా అధికారులు అందరూ పాల్గొన్నారు.

### పెండింగ్ బిల్లులు కోరుతూ

# మధ్యాహ్న భోజన పథక కార్మికుల ధర్నా

## స్వచ్ఛంద సంస్థలిచ్చే వేతనాలు కార్మికుల అకౌంటుకి జమచేయాలి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** మధ్యాహ్న భోజన పథకా కార్మికుల యొక్క సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ షాన్మోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చంద్రమళ్ళ పద్మ, కె.సత్తిరాజు మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు విద్యార్థికి రూ.20 పెంచాలని, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే వేతనాలు కార్మికుల అకౌంట్లో నేరుగా జమ చేయాలని, వంట గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 2024లో పెంచిన మెనూ చార్జీలను నేటికీ చెల్లించలేదని, తక్షణం బకాయిలతో సహా పెంచిన మెనూ ఛార్జీలను విడుదల చేయాలని కోరారు. వంట పాత్రలు, వంట షెడ్లు నిర్మించేందుకు ప్రత్యేక నిధులను కేటాయించాలని సూచించారు. సామూహిక వంటశాలల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అనేక మండలాల్లో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయ కారణాలతో మధ్యాహ్న భోజన పథక కార్మికులను తొలగించడానికి ఆపాలన్నారు. లేనిపక్షంలో రాజకీయ వేధింపులు, తొలగింపులపై జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, షేక్ పద్మ వెంకటలక్ష్మి, వరలక్ష్మి, సత్యవతి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీడి ముట్టడిని జయప్రదం చేయండి

## హెచ్.ఆర్ పాలసీ, ఎంటీఎస్‌కై ఉద్యోగుల పోరాట దీక్ష

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ జిల్లా సమగ్రశిక్ష జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి డిఆర్వోకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా చైర్మన్ మాతా చంటిబాబు మాట్లాడుతూ 21 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, ధరలు కనుగుణంగా వేతనాలు అన్ని కేటగిరీలుకు పెంచి, ఎంటిఎస్, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, పంజాబ్, కేరళ ప్రభుత్వాల మాదిరి ఆంధ్రాలో కూడా ఎస్.ఎస్.ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. గతంలో జోవో 3 ప్రకారం పీఆర్సీ ఆఖరి స్కెల్ వేతనాలు చెల్లించినట్లు ఇప్పటి పీఆర్సీ ప్రకారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జాబ్ చార్ట్ ప్రకారం సాయంత్రం 5 దాటాక వేబినార్ల పేరుతో వేధించడం ఆపాలన్నారు. ఈ ధర్నాకు ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. రవి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్తిరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, కోశాధికారి మలకా రమణ, ఏపీఎంఎస్ఆర్యు నగర అధ్యక్షులు స్వామి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ మద్దతు తెలియజేశారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి నాగమణి, డేనియల్, సీఆర్పీ సంఘం రాష్ట్ర అధ్యక్షుకు రాంజీ, మీరా సాహెబ్, స్వర్ణ సుధ, ఆనంతలక్ష్మి, గంగాధర్, సాయి కిరణ్, డి.సత్యన్నారాయణ, బి.వెంకటేశ్వరరావు, పి.సునీత, ఎస్.విజయ లక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన

# ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఉండూరులో ప్రకాశరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీల్లో కన్సోలేషన్ బహుమతి సీనియర్స్ విభాగంలో 8వ తరగతి చదువుచున్న ముద్దా సత్య, 9వ తరగతి చదువుచున్న దేవరపు సుదర్శన్ కార్తీక్, 1 వ తరగతి చదువుచున్న ముద్దా గోపాలకృష్ణ పొందినట్లు దాసం శేషారావు తెలియజేశారు. జిల్లాస్థాయిలో సీనియర్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి పొందిన వారికి శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు, ఏవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్యనా రాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, జువ్వల స్వామి తదితరులు అభినందించారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 42 ఫిర్యాదుల స్వీకరణ

## సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ మొత్తం 42 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు - 10, కుటుంబ కలహాలు - 8, ఇతర విభాగాలకు చెందినవి- 24గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి, అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
మంగళవారం, 25 నవంబర్ 2025
www.viswamvoice.com



# కాలం చెల్లిన మందుల ఆరోపణపై జీజీహెచ్ స్పష్టీకరణ

## విచారణ కమిటీ ఏర్పాటు - సూపరింటెండెంట్ డాక్టర్ పివివి సత్యనారాయణ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : సామాజిక మాధ్యమాల్లో "రాజమండ్రిలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాలం చెల్లిన బీపీ మందులు ఇస్తున్నారు" అనే ఆరోపణలు వ్యాప్తి చెందడంతో ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం కావడంతో ఆదివారం ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆసుపత్రి అధికారులు అత్యవసరంగా పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. పీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రకటించిన పోస్ట్‌కు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. వైరల్ అయిన పోస్టులో చూపించిన రెండు "అమ్లో లోడి ఫైన్"మాత్రల బ్యాచ్ నంబర్లను దృష్టిలో ఉంచుకుని, ఆసుపత్రి డ్రగ్ స్టోర్, ఫార్మసీ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, జారీ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించిన తర్వాత, ఆ బ్యాచ్ మందులు జీజీహెచ్‌లో ఎప్పుడూ అందలేదని నిర్ధారించామని తెలిపారు. పోస్టు చేసిన వ్యక్తిని ఆసుపత్రి యంత్రాంగం సామాజిక మాధ్యమం ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ, ఎటువంటి స్పందన రాలేదని అధికారులు వివరించారు. వైరల్ పోస్టులో పేర్కొన్న అనారోగ్యానికి సంబంధించి ఆ వ్యక్తి వివరాలు కూడా తెలియడం జరగలేదనీ సూపరింటెండెంట్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వారి ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించబడిందని, మరింత నిశితంగా విచారణ దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగా సంబంధిత అన్ని ఔషధాలపై నిశితంగా శోధన చేపట్టినట్లు తెలిపారు. జీజీహెచ్ డ్రగ్ స్టోర్‌లో ఉన్న అన్ని మందులు గడువు తేదీలు పరిశీలించిన తర్వాతే రోగులకు అందజేస్తున్నామని, వైద్యసేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఆరోపణలు నిరాధారమని స్పష్టంచేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కూడా దృష్టి పెట్టగా, సీఎం చంద్రబాబు సీరియస్‌గా పరిగణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు విలేకరులు అడుగగా, ఈ అంశం పై సంపూర్ణ నివేదికను జిల్లా కలెక్టర్ ద్వారా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. కాగా, విజయవాడ సెంట్రల్ డ్రగ్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బాలు శనివారం రాజమహేంద్రవరం వచ్చి ఈ అంశంపై ప్రత్యేకంగా విచారణ నిర్వహించినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. అయితే ఈ సందర్భంగా సదరు మందులు జీజీహెచ్ లో ప్రిస్క్రైబ్ చెయ్యడం జరగలేదని నిర్ధారణ చేసినట్లు తెలిపారు. పోస్టులో పేర్కొన్న టాబ్లెట్లు రాజమహేంద్రవరంలోని ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఇవ్వబడినవని ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, పోస్టు చేసిన వ్యక్తి పూర్తి వివరాలు ఇవ్వకపోవడంతో స్థలం ఖచ్చితంగా నిర్ధారించడానికి అవకాశం లేకపోయిందని, ఈ సంబంధిత హెల్త్ కమిషనర్, జిల్లా డి ఎం హెచ్ ఓ అధికారులు దీనిపై అందించాలి అని తెలిపారు. ఈ సమావేశంలో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ పి. శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ఎస్కే నసీరుద్దీన్, ఆర్ఎంవో ఏవి సుబ్బారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

**విచారణ కమిటీ ఏర్పాటు:**

రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనా జనరల్ ఆసుపత్రిలో రోగులకు గడువు ముగిసిన మందులు ఇవ్వబడినట్లు వచ్చిన ఆరోపణలపై తక్షణం సమగ్ర విచారణ చేపట్టేందుకు జిల్లా పరిపాలన నాలుగు మంది అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇన్‌చార్జ్ డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. కృష్ణం రాజు, ఇన్‌చార్జ్ సీఎఎస్%-%ఆర్ఎంఓ డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) డాక్టర్ షేక్ నసీరుద్దీన్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) పీ. శ్రీనివాస్ సభ్యులుగా 24.11.2025న విచారణ నిర్వహించి, పూర్తి వివరాలతో 24 గంటల్లోపు నివేదికను కలెక్టర్‌కు సమర్పించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు.

# పిజిఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరణ

## ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల విభాగాల అధికారులతో సమీక్ష

## పుష్కరాల నేపథ్యంలో శాఖల ప్రతిపాదనలు వెంటనే హెచ్ఓడీలకు పంపాలి : కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : సోమవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ భూసంబంధిత, కుటుంబ, సంక్షేమ సమస్యలను కలెక్టర్ ముందు వినిపించారు. పిజిఆర్ఎస్‌లో మొత్తం రెండు వందలకుపైగా అర్జీలు స్వీకరించబడినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అర్జీల పరిష్కారంలో ప్రతి శాఖాధికారి వ్యక్తిగత బాధ్యత వహించి సమస్యల్ని నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలు చేసిన ప్రతి ఫిర్యాదుపై స్పష్టమైన విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులకి అర్జీలు అందచేయాలని సూచించారు. 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి కూడా అర్జీలు ఇవ్వలని సూచించారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్ర స్థాయి అర్జీలు పై కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

**అధికారులతో సమీక్షా**

జిల్లా రెవెన్యూ, అభివృద్ధి, హౌసింగ్, సంక్షేమ శాఖలకు చెందిన ఐదుగురు ముఖ్యాధికారులతో పలు సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ సర్వే పురోగతి, భూ రికార్డుల శుద్ధి, రెవెన్యూ వివాదాల పరిష్కారం మరియు ప్రజలకు పారదర్శక సేవల అందుబాటుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధిత శాఖలు వెంటనే తమ ప్రతిపాదనలు హెడ్‌ఆఫీసులకు పంపించాలని జిల్లాకలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాల మంజూరుకు జిల్లావ్యాప్తంగా జరుగుతున్న సర్వేను నవంబర్ 30లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని, స్థలం ఉన్నా ఇల్లు లేని అర్హులందరి వివరాలను నిర్ణీత యాప్‌లో నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. నమోదు గడువు దాటితే పేదలకు గృహ మంజూరులో మరో 2-3 సంవత్సరాల ఆలస్యానికి దారితీసే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు.

**పిజిఆర్ఎస్‌లో వచ్చిన కొన్ని అర్జీలు**

తాళ్లపూడి నివాసి మల్లిపూడి కుటుంబరావు కోరుకొండ మండలం మధురపూడిలో 5.65 ఎకరాలు, గాడాలలో 14.065 ఎకరాల భూమిని ధర్మతేజా సోషల్ సర్వీస్ సొసైటీ పేరుతో ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలని చేసిన అర్జీపై తహసిల్దార్ తక్షణ విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కాతేరూ కు చెందిన కే.దళయ సర్వే నం. 110/3లోని నిషేధ జాబితాలో ఉన్న భూమి రికార్డుల సవరణ కోరగా, దానిపై సమగ్ర పరిశీలన చేయాలని ఆదేశించారు. పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన కేతా వెంకట్రావు, సరోజి తమ కూతుళ్లు పద్మావతి, తోట రాణి తమను చూసుకోకపోవడం, గతంలో వారి పేరుతో చేసిన భూ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని చేసిన అర్జీపై ఆర్డీవో చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి కోటిలింగాలపేట కు చెందిన పి. జగదీశ్ రీ-సర్వే రిపోర్ట్ సవరణ కోరడంతో, సంబంధిత రికార్డులు పరిశీలించి నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, ఎస్డిసి పి.భాగ్యలక్ష్మి, డీఎస్పీ విద్య, సీపీవో ఎల్.అప్పలకొండ, డీఎల్‌డిఓ పి.వీణాదేవి, జిల్లా అధికారులు ఆర్.సురేష్, వి.పార్వతి, ఎన్.బుజ్జి, కే.తిలక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాలం తీరిన మందులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

## ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన చంద్రబాబు - మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ రచ్చబండ

## 34,39వ వార్డుల రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి,మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ,బాబు షూరిటి మోసాలపై 34,39 వ వార్డులకు రచ్చబండ కార్యక్రమం స్థానిక ఆర్యాపురం శ్రీ సత్య నారాయణ స్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే 34,39 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా ఇంచార్జీలు పోలు విజయ లక్ష్మీ, లంక ప్రసాద్ కలసి ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజలకు ఎన్నో కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి అధికారం లోకి వచ్చిన వెంటనే అసలు రంగు బయట పడింది భరత్ అన్నారు. ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ తన మనుషులకు అమ్మెద్దం అనుకుంటే జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది, ప్రజల ఆరోగ్య విషయంలో పిల్లల చదువు విషయంలో అసలు జగనన్న పార్టీ తగ్గేది లేదు అని భరత్ అన్నారు. ఇప్పటికీ 10 కేసులు పెట్టారు పెట్టండి ఇంకా పెట్టండి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకముగా చేస్తుంటే ప్రజలు త్వరలో సరి అయిన గుణపాఠం చెప్తారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధికి భావన రైస్ ఉత్తమమైనది

## భావన రైస్‌తో ఆరోగ్యం కాపాడుకోండి

## రాజమండ్రిలో భావన దయా బెస్ట్ రైస్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

## ఆదిరెడ్డి అప్పారావు, గన్ని కృష్ణ చేతుల మీదుగా ప్రారంభం








రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రతిరోజు పండగే భావన డయాబెటిస్ బెస్ట్ రైస్ అని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణలు పేర్కొన్నారు. సోమవారం రాత్రి రాజమండ్రి దానవాయిపేట లో భావన దయా బెస్ట్ రైస్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు రిబ్బన్ కట్ చేసి నూతన బ్రాంచ్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం కాపాడుకునేందుకు భావన రైస్ ఉత్తమమైనదని అన్నారు. తాను దంపుడు బియ్యం తింటానని షుగర్ వ్యాధి నియంత్రణలో ఉంచేందుకు భావన రైస్ ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ఈ రైస్ ప్రతి ఒక్కరు వినియోగించి పది మందికి చెప్పాలని పిలుపు ఇచ్చారు. గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో డయాబెటిస్ కు భారతదేశం కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. భారతదేశంలో జీవనశైలి వలన ఎక్కువ శాతం షుగర్ వ్యాధికి గురి అవుతున్నారని వివరించారు. ఆహార నియమాలు పాటించి వ్యాయామం చేయడం ద్వారా షుగర్ వ్యాధిని నియంత్రించవచ్చునని అన్నారు. భావన రైస్ వినియోగించడం ద్వారా షుగర్ వ్యాధిని అరికట్టవచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరు భావన డయాబెటిస్ బెస్ట్ రైస్ వినియోగించాలని సూచించారు. భావన దయా బెస్ట్ రైస్ కంపెనీ చైర్మన్ సుధీర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో రాజమండ్రి నూతనంగా ప్రారంభించిన 21 బ్రాంచ్ అని తెలిపారు. 7 సంవత్సరాలు రిసెర్చ్ చేసి 7గురు సైంటిస్టులు భావన దయా బెస్ట్ రైస్ ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ రైసు గవర్నమెంట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అభివృద్ధి చేశారని వివరించారు. ఈ రైస్ లో కార్బోహైడ్రేట్స్, మిలియట్స్ , షుగర్ కంటెంట్ తక్కువగా ఉంటుందని అమెరికా సంస్థల సైతం ఒప్పుకున్నాయని అన్నారు. సీజీఎం టెక్నాలజీ తో అభివృద్ధి చేసిన ఈ రైస్ వినియోగించడం వలన మొదటి రోజు నుంచి షుగర్ వ్యాధి కంట్రోల్ లో ఉంటుందని అన్నారు. ఈ రైస్ ఉపయోగించడం వల్ల షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రతిరోజు పండుగ వంటిదని వివరించారు. తన తాతగారు, షుగర్ పేషెంట్ అని అలాగే తండ్రి కూడా షుగర్ పేషంట్ కావడం వలన చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాను ఒక ఆర్టికల్ చదివి భావన డయాబెటిస్ బెస్ట్ రైస్ రైతులు ద్వారా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ రైస్‌ని ప్రతి ఒక్కరు వినియోగించి షుగర్ వ్యాధి నుంచి విముక్తులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వద్రే శ్రీనివాసరావు,ఆర్యాపురం దేవస్థానం చైర్మన్ మళ్ళ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత గంజాయి రవాణా - పట్టుబడ్డ నలుగురు వ్యక్తులు అరెస్టు

## 2 వాహనాల్లో గంజాయి తరలింపు - పూర్తి దర్యాప్తు.. 6వ కోర్టులో నిందితులను హాజరు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ఆదివారం సాయంత్రం బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో ఈస్ట్ జోన్ డిఎస్పి విద్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 22వ తేదీన ముందస్తు సమాచారం మేరకు దివాన్ చెరువు వద్ద జీరో పాయింట్ నిషేదిత గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యాన్, కార్‌ను పట్టుకు న్నారు. డీఎస్పీ ఆదేశాలతో ముందస్తు సమాచారం మేరకు పట్టుబడ్డ వ్యక్తులను బొమ్మూరు ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేసి అరెస్ట్ చేయడం జరిగింది. మొత్తం వీటి విలువ ( అక్షరాల ఒక కోటి డబ్బై ఒక లక్ష నలబై ఐదు వేల ఐదు వందల రూపాయలు) అంచనా వేశారు.ఒరిస్సా బరంపురంకు చెందిన "రాము"అనే వ్యక్తి గంజాయి కొనుగోలు చేసి కర్ణాటక రాష్ట్రానికి తరలి స్తున్నట్టు తెలిపారు. అరెస్ట్ అయిన 4గురు వ్యక్తులను 23వ తేదిన వీరిని రాజమండ్రి 6వ ఏఐ ఎఫ్‌సిఎం కోర్ట్‌లో హాజరు పరచుచు న్నాము అని తెలిపారు. ఈ కేసులో పోలీసులు చూపిన ప్రతిభకు సిబ్బందిని అభినందించారు. పాత్రికేయుల సమావేశంలో బొమ్మూరు ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సేవ భావన సమాజ అభివృద్ధికి పునాది

## శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : శ్రీ సత్యసాయి సత్య జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, సేవ భావన సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, యువత ఈ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభ్యున్నతిలో తమ వంతు పాత్ర నిర్వర్తించాలని సూచించారు. రాజమహేంద్రవరం ఆల్కాట్ గార్డెన్స్‌లోని శ్రీసత్యసాయిబాబా మందిరంలో ఆదివారం ఉదయం జరిగిన సంప్రదాయ పూజా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శతజయంతి వేడుకల భాగంగా నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమం లో కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొని ముందుగా శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి ఘనంగా నివాళులు తెలిపారు. అనంతరం భక్తులతో కలిసి భజనల్లో పాల్గొని, సాయి సేవా సంస్థలు వివిధ సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమం ఆల్కాట్ గార్డెన్స్, రాజమహేంద్రవరం లోని శ్రీ సత్యసాయి మందిరం ప్రాంగణంలో నిర్వహించబడింది. శతజయంతి వేడుకల సందర్భంగా కలెక్టర్ చేతులతో ప్రత్యేక కేక్ కట్ చేయడం జరిగింది. శ్రీసత్యసాయి సేవా సమాజము ఆధ్వర్యంలో, శ్రీ సత్యసాయి మందిరం, శ్రీ సత్య సాయి గురుకులం ఇంగ్లీష్ మీడియం పాఠశాల పరిసరాల్లో ప్రతి నెలా నిర్వహించే భజన, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేపడుతున్న ప్రతి నెల రెండవ ఆదివారం మరియు నాల్గవ ఆదివారం సాయంత్రం 4:50 గంటల నుంచి 5:45 గంటల వరకు జరిగే సద్వినియోగ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను కలెక్టర్ కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు, సెక్రటరీ, సేవాదళ ప్రతినిధులు , భక్తులు, గురుకులం టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలకు, టాక్సీలకు

# ప్రీపెయిడ్ స్టాండ్ ఏర్పాటు చేయాలి

## అడిషనల్ ఎస్పీకి రైల్వే అడ్వైజర్ కమిటీ విజ్ఞప్తి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : నిత్యం రద్దీగా ఉండే రాజమండ్రి రైల్వే స్టేషన్లో ప్రయాణికుల భద్రతలో భాగంగా ఆటోలకు, టాక్సీలకు ప్రీపెయిడ్ స్టాండ్ ఏర్పాటుచేయాలని అడిషనల్ ఎస్పీ మురళీ కృష్ణ కు రైల్వే అడ్వైజర్ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు రైల్వే స్టేషన్ అభివృద్ధి అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యులు పీవి సుబ్రమణ్యం, బండి సత్య ప్రసాద్, భోజి హరి రామ్, డివి రామారావు,యానాపు ఏసు తదితరులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. నిత్యం వేలాదిమంది రైల్వే స్టేషన్ కి రావడం, ప్రయాణించడం జరుగుతోందని, పైగా 2027లో గోదావరి పుష్కరాలు కూడా రాబోతున్న నేపథ్యంలో ప్రీపెయిడ్ స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు.

# వసతి గృహాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

## కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాం - డిఎమ్‌హెచ్‌వో వెంకటేశ్వర రావు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కలనెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న 63 రెసిడెన్షియల్ హాస్టళ్లలోనీ విద్యార్థులకి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కే.వెంకటేశ్వర రావు తెలియ చేశారు.అందులో భాగంగా పది గిరిజన సంక్షేమ, 21 వెనుకబడిన తరగతుల, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ 32 సాంఘిక సంక్షేమ వసతి గృహాలను వైద్యాధికారులు మరియు పారా మెడికల్ సిబ్బంది పాల్గొని సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని అంచనా వేయడానికి జనరల్ చెకప్, పోషకాహార స్థితి, వ్యక్తిగత పరిశుభ్రత, సాధారణ వ్యాధుల గుర్తింపు వంటి అంశాలను విపులంగా పరిశీలించడం , వాటిని వివరాలు జాగ్రత్త చేయడం జరిగిందనీ తెలిపారు. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా స్నేహపూర్వక కౌన్సిలింగ్ సెషన్లు ఏర్పాటు చేసి, ఒంటరితనం, ఒత్తిడి, నిరుత్సాహం వంటి సమస్యలపై విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి అవసరమైన సూచనలు అందించామన్నారు. ఆశావహ దృక్పథం ప్రాముఖ్యతను వివరించి, శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో విద్యార్థుల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి ఒక కీలకమైన ముందడుగు అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

## సినీ వాయిస్ CINEMA

# అటువంటి క్యారెక్టర్‌లో నటించాలి..

## మదిలో కోరికను బయటపెట్టిన యంగ్ బ్యూటీ



ఇండస్ట్రీలోకి రావడానికి ప్రతి ఒక్కరికీ ఒక్కో ఇన్‌స్పిరేషన్ ఉంటుంది. కొందరికి వ్యక్తులు అయితే మరికొందరికీ క్యారెక్టర్స్. కొందరికి సినిమా మీద ఉన్న ప్రేమ. అలా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తన మనసుకు నచ్చిన క్యారెక్టర్ లేదా తన మనసులో నిండిన పాత్రను చేయాలని కోరుకుంటారు నటీనటులు. ఈ యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సె కూడా అదే చెబుతోంది. అసలు ఏంటా పాత్ర.. ఎవరు చేశారు. తెలుసుకుందాం.. టాలీవుడ్? చరిత్రలో అరుంధతి సినిమా ఓ మైలురాయి. లేడీ ఓరియెంటెడ్? సినిమాలు కూడా విజయం సాధించగలవు అని చెప్పడానికి చక్కని ఉదాహరణ. కోడి రామకృష్ణ దర్శకత్వంలో అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో రూపొందిన ఈ సినిమా సినీప్రేక్షకులను అలరించడంతోపాటు జాతీయస్థాయిలోనూ ఎన్నో అవార్డులను దక్కించుకుంది. ఆ తరువాత ఎన్ని లేడీ ఓరియెంటెడ్? సినిమాలు వచ్చినా అరుంధతి సినిమాను బీట్ చేయలేకపోయాయి. అరుంధతి సినిమా ప్రేక్షకులకే కాదు, నటీనటులకు కూడా ఫేవరెట్?. తాజాగా ఓ యంగ్? హీరోయిన్? అరుంధతి సినిమా వంటి సినిమాలో నటించాలని ఉందంటూ తన కోరికను బయటపెట్టింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'నాకు అరుంధతి లాంటి పవర్‌ఫుల్ హీరోయిన్-ఓరియెంటెడ్ సినిమాల్లో నటించాలనేదే పెద్ద కల. ఆ సినిమా చూసినప్పటి నుంచి ఆ పాత్రలోని ధైర్యం, భయానకత, భావోద్వేగాలు నన్ను వణికించాయి' అంటూ చెప్పుకొచ్చింది. ఇంతకీ ఎవరా హీరోయిన్?? 2009లో వచ్చిన అరుంధతి ఎందుకు ఇంత ప్రత్యేకం?

### కల్ట్? క్లాసిక్?..

కోడి రామకృష్ణ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా తెలుగు సినీ చరిత్రలో మహిళా కథానాయిక ప్రధానంగా వచ్చిన అరుదైన హారర్-ఫ్యాంటసీ థ్రిల్లర్. రెండు కాలాల మధ్య జరిగిన ఓ ఆసక్తికరమైన కథ, అరుంధతి, పశుపతి, జేజమ్మ, త్యాగం, పగ%ొ% ఇవన్నీ కలిపి అరుంధతి ఒక కల్ట్ క్లాసిక్‌గా మారింది. బ్లాక్‌బస్టర్ హిట్ మాత్రమే కాదు, మహిళలు కూడా భారీ కథలు మోయగలరని రుజువు చేసిన సినిమా. ఆ ఒక్క సినిమాతోనే అనుష్క ఆ రోజుల్లోనే పాన్-ఇండియా స్టార్‌డమ్ సాధించారు. ఆ తర్వాత కూడా రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్? చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు.

### అలాంటి పాత్రలో..

ఇప్పుడు మళ్లీ అరుంధతి లాంటి పాత్ర కోసం ఒక యంగ్ హీరోయిన్ ఆశపడటం సౌత్ ఇండస్ట్రీలో చర్చనీయాంశం అయింది. తెలుగులో మిస్టర్ బచ్చన్‌తో డెబ్యూ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్సే భామ ఇటు దక్షిణాదితో పాటు అటు బాలీవుడ్?లోనూ రాణిస్తోంది. ప్రస్తుతం రామ్ పోతినేనితో ఆంధ్రా కింగ్ తాలూక సినిమాతో తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించేందుకు సిద్ధమైంది. అయితే ఆమెకు ఇష్టమైన జోనర్ మాత్రం గ్లామర్ లేదా రొమాంటిక్ కాదు, హారర్-ఫ్యాంటసీ-పీరియాడిక్ యాక్షన్! 'అరుంధతి లాంటి పాత్రలో నేను కత్తి ఎత్తుకుని, రక్తం చిందిస్తూ, దుష్టశక్తులతో పోరాడాలని ఉంది' అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది భాగ్యశ్రీ. అరుంధతి 2 లేదా అలాంటి భారీ ఫిమేల్ సెంట్రిక్ సినిమా తీస్తే ఆ పాత్ర కోసం భాగ్యశ్రీని ఫిక్స్ చేయాలంటూ నెట్టింట ఫ్యాన్స్ చర్చ కూడా నడుస్తోంది. భాగ్యశ్రీ బోర్సె కోరిక ఏ సినిమాతో తీరుతుందో చూడాలి మరి!

# యాభై ఏళ్ళ హీరోలు... హీరోయిన్లు!





యాభై అంకెకు ఒక అర్థం పరమార్థం ఉంది. వందకు సంపూర్ణత్వం ఎలా ఉందో అందులో యాభైకి కూడా ఒక విలువ గౌరవం ఉంది. ఇక అర్ధ శతాబ్దం పాటు ఒకే రంగంలో కానీ వృత్తిలో కానీ నిరంతరాయంగా శ్రమిస్తూ రాణిస్తూ ఉంటే కనుక అది ఎంతో గొప్పగానే చూడాల్సి ఉంటుంది. అలాంటి ఘనతను దేశంలో చలన చిత్ర రంగంలో ఎంతో మంది సాధించారు. అయితే బాలీవుడ్ తో పాటుగా అతి పెద్ద పరిశ్రమగా ఉన్న టాలీవుడ్ లో యాభై ఏళ్ళ చలన చిత్ర చరిత్రను సొంతం చేసుకున్న హీరోలు మనకు కళ్ళ ముందే చాలా మంది కనిపిస్తారు. ఇక టాలీవుడ్ గురించే మాట్లాడుకుంటే ఈ ఘనత సాధించిన వారు లివింగ్ లెజెండ్స్ గా కొందరు ఉన్నారు.

### బాలయ్య అచీవ్ మెంట్ :

నటరత్న ఎన్టీఆర్ తనయుడిగా టాలీవుడ్ లో బాలనటుడిగా అరంగేట్రం చేసిన నందమూరి బాలకృష్ణ 1974 నుంచి ఏ ఒక్క ఏడాది మిస్ కాకుండా ఈ రోజుకీ నటిస్తూనే ఉన్నారు. 1974 ఆగస్టు 30న బాలయ్య నటించిన తొలి చిత్రం తాతమ్మకల రిలీజ్ అయింది. అలా ఆయన 2024 ఆగస్టు 30 నాటికి యాభై ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు చలన చిత్ర పరిశ్రమ అంతా కలసి సత్కారం చేసింది. ఇదే సందర్భంలో కేంద్రం కూడా ఈ ఏడాది పద్మభూషణ్ అవార్డుని బాలయ్యకు ప్రదానం చేసింది. తాజాగా గోవాలో జరుగుతున్న ఇఫీ ఫెస్టివల్‌లో బాలయ్యని కేంద్రం ఘనంగా సన్మానించింది.

### మోహన్ బాబు శకం :

ఇక ఇదే వరసలో చూస్తే టాలీవుడ్ లో విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న మోహన్ బాబు కూడా 1975 నవంబర్ 22న నటుడుగా తెరంగేట్రం చేశారు. స్వర్గం నరకం సినిమా ద్వారా మోహన్ బాబు హీరోగా దర్శకరత్న దాసరి నారాయణరావు దర్శకత్వంలో ఎంట్రీ ఇచ్చారు. అది లగాయతు ఈ రోజు దాకా మోహన్ బాబు నటిస్తూనే ఉన్నారు. కేవలం హీరోగానే కాదు, క్యారెక్టర్ యాక్టర్ గా విలన్ గా ప్రత్యేక పాత్రలలో కూడా ఆయన మెప్పించారు. ఇక మోహన్ బాబు యాభై ఏళ్ళ సినీ జీవితం సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రజనీకాంత్ సహా ఇతర సినీ ప్రముఖులు అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు తో పాటు అనేక మంది రాజకీయ ప్రముఖులు హాజరై మోహన్ బాబు చేసిన సేవలను కొనియాడారు.

### ఈ లిస్టులో వారూ :

ఇదే జాబితాలో యాభై ఏళ్ళ చలన చిత్ర జీవితాన్ని పూర్తి చేసుకున్న వారిలో మురళీ మోహన్ కూడా ఉన్నారు. ఆయన 1973లో సినీ రంగ ప్రవేశం జగమే మాయ చిత్రం ద్వారా చేశారు, 2023లో ఆయనకు హైదరాబాద్ లో జరిగిన సత్కార కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిధిగా హజరయ్యారు. అనేక మంది చలన చిత్ర ప్రముఖులు అంతా ఆ కార్యక్రమానికి అటెండ్ అయ్యారు. సహజ నటి జయసుధ కూడా యాభై ఏళ్ళ జీవితాన్ని 2023లోనే పూర్తి చేసుకున్నారు. పండంటి కాపురం చిత్రం ద్వారా ఆమె తొలిసారి కెమెరా ముందుకు వచ్చారు. ఇదే సినిమాలో బాలనటుడిగా పరిచయం అయిన హీరో నరేష్ కూడా 2022 లో యాభై ఏళ్ళ సినీ జీవితాన్ని పూర్తి చేసుకున్నారు. ఇంకా చెప్పాలీ అంటే గిరిబాబు వంటి వారు యాభై ఏళ్ళ సినీ జీవితం చూశారు.

### మెగాస్టార్ యుగం :

ఇదే వరసలో మెగాస్టార్ యాభై ఏళ్ళ సినీ వేడుకలకు తెర లేవనుంది ఆయన 1978 సెప్టెంబర్ 22న ప్రాణం ఖరీదు సినిమా ద్వారా వెండి తెరకు పరిచయం అయ్యారు. నిజానికి ఆయన మేకప్ వేసుకున్న తొలి చిత్రం పునాది రాళ్ళు, అది రిలీజ్ లేటు అయింది, రెండవ చిత్రంగా ఉన్న ప్రాణం ఖరీదు మొదట విడుదల అయింది. ఇక మరో మూడేళ్ళలో మెగాస్టార్ అర్ధ శతాబ్దపు సినీ జీవిత వేడుకలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఇలా చూస్తే కనుక ఇన్నేళ్ళ పాటు ప్రేక్షకులను మెప్పించి రాణించడం అన్నది చాలా కష్టం. రాను రానూ హీరోల సినీ కెరీర్ స్పాన్ కూడా తగ్గిపోతోంది. స్టార్ హీరోల హవా కూడా మునుపటిలా ఉండడం లేదు. దాంతో ఈ యాభై ఏళ్ళ హీరోల వైభవం తరువాత తరంలో చూస్తారా లేదా అన్న సందేహం అయితే చాలా మందిలో ఉంది.

## క్రీడా వాయిస్

### సూపర్ ఓవర్లో 0/2..యాంటీ క్లైమాక్స్‌తో

# బంగ్లాపై టీమ్‌ఇండియా ఓటమి




టీమ్‌ఇండియాకు షాక్.. ! అది కూడా బంగ్లాదేశ్ చేతిలో..! ఫైనల్ కు చేరినట్లే అని భావించిన సమయంలో అనూహ్య ఓటమి..! పైగా సూపర్ ఓవర్లో మరింత ఘోరమైన అనుభవం.. వరుసగా రెండు బంతుల్లో హిట్టర్లయిన బ్యాటర్లు డకౌట్..! అయితే, అటు బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్లో తొలి బంతికే వికెట్ కోల్పోయింది. కానీ, రెండో బంతి వైడ్ పడింది..! ఇందులో ఓ ట్విస్టుంది.. ఆ బంతికి స్టంపింగ్ మిస్ అయింది..! బంగ్లా గెలిచింది..! ఫైనల్ చేరింది..! మన కంటే చిన్న జట్టయిన బంగ్లా చేతిలో సెమీస్ ఓటమితో భారత్ నిరాశగా ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే, దీనికి ముందు కూడా మ్యాచ్ క్లయిమాక్స్ లో ఆసక్తికర ట్విస్టులు చోటుచేసుకున్నాయి. దోహాలో జరుగుతున్న ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో శుక్రవారం వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మ సారథ్యంలోని టీమ్ ఇండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లు ప్రత్యర్థిని బాగానే నిలువరించారు. బంగ్లా ఓపెనర్ హబీబుర్ సోహాన్ (46 బంతుల్లో 65 పరుగులు, 3 ఫోర్లు, 5 సిక్సులు) హాఫ్ సెంచరీ చేసినా మిగతావారు పెద్దగా రాణించలేదు. కానీ, ఆఖర్లో ఎస్ఎం మెహరాబ్ కేవలం 18 బంతుల్లోనే48 పరుగులు బాదాడు. ఇందులో 6 సిక్సులు ఉండడం గమనార్హం. నిర్ణీత 20 ఓవర్లలోఆరు వికెట్ల నష్టానికి బంగ్లా 194పరుగులు చేసింది. ఛేజింగ్ లో టీమ్ ఇండియా దూకుడు 195 పరుగుల టార్గెట్ తో బరిలో దిగిన టీమ్ ఇండియాకు 14 ఏళ్ల కుర్ర ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38, 2 ఫోర్లు, 4 సిక్సులు), ఐపీఎల్ సంచలనం ప్రియాంశ్ ఆర్య (23 బంతుల్లో 44, 4 ఫోర్లు, 3 సిక్సులు) చెలరేగి ఆడి శుభారంభం ఇచ్చారు. 6.2 ఓవర్లలోనే 62 పరుగులు జోడించి ఇద్దరూ ఔటయ్యారు. జితేశ్ శర్మ (23 బంతుల్లో 33, ఫోర్, 2 సిక్సులు), నేహాల్ వధేరా (29 బంతుల్లో 32, 2 ఫోర్లు, సిక్స్) నిలవడంతో టీమ్ ఇండియా ఛేజింగ్ లో దూసుకెళ్లింది. మధ్యలో బంగ్లా బౌలర్లు కట్టడి చేయడంతో విజయ సమీకరణం చివరి ఓవర్లో 16 పరుగులుగా మారింది. అశుతోష్ శర్మ ఒక ఫోర్, సిక్స్ బాది పరిస్థితిని తేలిక చేశాడు. కానీ, ఆ ఓవర్ 5వ బంతికి ఔటయ్యాడు. గెలవాలంటే చివరి బంతికి ఫోర్ కొట్టాల్సిన పరిస్థితిలో హర్ష్ దూబె 3 పరుగులు చేశాడు. బంగ్లా వికెట్ కీపర్ రనౌట్ ను మిస్ చేయడంతో మ్యాచ్ టై అయి సూపర్ ఓవర్ కు దారితీసింది.సూపర్ థ్రిల్లర్ ఓవర్.. సూపర్ ఓవర్లో బంగ్లా పేసర్ రిప్పన్ మొండల్ బంతి అందుకోగా.. టీమ్ ఇండియా తరఫున కెప్టెన్ జితేశ్ క్రీజులోకి వచ్చి మొదటి బంతికే బౌల్డయ్యాడు. అతడి స్థానంలో దిగిన ఆశుతోష్ కూడా క్యాచ్ ఔట్ కావడంతో పరుగులేమీ లేకుండానే సూపర్ ముగిసింది. (రెండు వికెట్లు పడితే తర్వాతి బంతులు వేయరు). కేవలం ఒక్క పరుగు చేస్తే సెమీ ఫైనల్ గెలిచే చాన్సు ఉండగా సూయాశ్ శర్మ బౌలింగ్ లో బంగ్లా బ్యాటర్ యాసిర్ అలీ క్యాచ్ ఇచ్చి మొదటి బంతికే ఔటయ్యాడు. రెండో బంతికి సూయాశ్ వైడ్ వేయడంతో పరుగు వచ్చింది. కానీ, అదే సమయంలో బ్యాటర్ అక్బర్ అలీ స్టంపింగ్ చాన్స్ మిస్ అయింది. బంగ్లా గెలిచింది. మలుపులు తిరిగిన క్లైమాక్స్ తో బంగ్లా ఫైనల్ చేరింది.

### దశాబ్దాల తర్వాత వన్డే టీమ్

# ఇండియాలో ఇద్దరు అచ్చ తెలుగోళ్లు

ఎప్పుడో 30 ఏళ్ల కిందట టీమ్ ఇండియా వన్డే జట్టులో ఇలా ఇద్దరు తెలుగోళ్లు ఉండేవారు.. తర్వాతి కాలంలో లక్ష్మణ్ కే వన్డే జట్టులో చోటు కష్టమైంది. అంబటి రాయుడు కూడా వన్డే జట్టులోకి వచ్చినా ఎక్కువ మ్యాచ్ లు ఆడలేదు. టి20ల్లో మాత్రం చెప్పుకోదగ్గ సంఖ్యలో ఆడాడు. ఇక ఇటీవలి కాలంలో హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్ వన్డే జట్టులో కీలకంగా ఎదిగాడు. అయితే, బ్యాట్స్ మన్ పరంగా చూస్తే వన్డేలకు ఎంపికవుతున్న తెలుగు క్రికెటర్లు లేరు. ఇప్పుడు మాత్రం ఒకేసారి ఇద్దరు ఆటగాళ్లకు చోటు దక్కింది. దక్షిణాఫ్రికాతో ఈ నెల 30 నుంచి జరిగే మూడు వన్డేల సిరీస్ కు ఆదివారం జట్టు ను ప్రకటిం చారు. రెగ్యులర్ కెప్టెన్ శుబ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయాలతో దూరం కావడంతో బ్యాట్స్ మన్ కేఎల్ రాహుల్ కు కెప్టెన్సీ అప్పగించారు. వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషభ్ పంత్ ను వైస్ కెప్టెన్ గా ప్రకటించారు. ఇదే జట్టులో తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డిలకు చాన్స్ దక్కింది. సిరాజ్ కు మాత్రం విశ్రాంతి ఇచ్చారు.



### వారికి మళ్లీ పిలుపు.. ఓపెనర్‌గా జైశ్వాల్

దేశవాళీల్లో దుమ్మరేపే ప్రతిభావంతుడైన బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ కు గిల్ స్థానంలో పిలుపుదక్కింది. కొన్నాళ్ల నుంచి వన్డేల్లోకి తీసుకోని సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను ఈ సిరీస్ కు ఎంపిక చేశారు. ఇటీవల బాగా రాణిస్తున్న అక్షర్ పటేల్ ను పక్కనపెట్టారు. మేటి పేసర్ బుమ్రాతో పాటు, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికీ రెస్ట్ ఇచ్చారు. మరోసారి సంజూ శాంసన్ కు మొండిచేయి చూపారు. టెస్టుల్లో రాణిస్తున్న యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్.. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించన ున్నాడు. మిడిలార్డర్ లో తిలక్.. ఆసియాకప్ గెలుపులో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మను శ్రేయస్ అయ్యర్ స్థానంలో మిడిలార్డర్ లో ఆడే చాన్సుంది. తిలక్ ఇప్పటి వరకు 4 వన్డేలు ఆడాడు. ఈ ఫార్మాట్ లోనూ అతడు సత్తా చాటుకునే అవకాశం వచ్చింది. సీనియర్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఇంకా గాయం నుంచి కోలుకోకపోవడంతో తెలుగు ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి చాన్స్ వచ్చింది. పేస్ బౌలింగ్ బాధ్యతను ప్రసిద్ధ్, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా మోయనున్నారు. మొదటి వన్డే రాంచీలో ఈ నెల 30న, రెండో వన్డే డిసెంబరు 3న రాయ్ పూర్ లో, మూడో వన్డే డిసెంబరు 6న విశాఖపట్నంలో జరగనుంది.

దక్షిణాఫ్రికాతో సిరీస్ కు ఇదీ జట్టుః రాహుల్ (కెప్టెన్), పంత్ (వైస్ కెప్టెన్), జైశ్వాల్, ధ్రువ్ జురెల్, రోహిత్, రుతురాజ్, కోహ్లి, తిలక్, నితీశ్, సుందర్, జడేజా, కుల్దీప్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్, అర్షదీప్.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com